ఈనాడు
యాదాద్రి భువనగిరి

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు



సమయం లేదు మిత్రమా

క్షేత్రాభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ విస్తరణ పనులను ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి శనివారం పరిశీలించారు. కొండపై జరుగుతున్న పనులన్నీ జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని సూచించారు. – 11లో



చెప్పులరిగినా అప్పులివ్వరు..

మితిమీరిన కనికరించరు


- యాసంగి సాగుకు పెట్టుబడి కష్టం
- కాళ్లరిగేలా తిరుగుతున్నా రుణాల్వివని బ్యాంకులు
- మూడు జిల్లాల్లోనూ సగం లక్ష్యం కూడా చేరుకోని వైనం
- అధిక వడ్డీలకు షావుకార్లను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

ఈనాడు, యాదాద్రి, న్యూస్‌టుడే, నూతన్‌కల్ గ్రామీణం

ఇది ఒక్క మోతీలాల్ పరిస్థితే కాదు మూడు జిల్లాల్లోనూ అన్నదాతల దుస్థితి ఇదే. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితో అసలైన తరుణం మించిపోతున్నా అన్నదాతలను బ్యాంకర్లు కరుణించడం లేదు. యాసంగి సీజన్ మొదలై మూడు నెలలు గడుస్తున్నా రుణ లక్ష్యంలో 50 శాతం కూడా చేరుకోలేదు. సూర్యాపేట, యాదాద్రిలతో పోలిస్తే నల్గొండ జిల్లాలో పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉన్నా గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది రైతులకు సరైన సమయానికి రుణాలు అందని (మిగతా 7లో)



ఈ రైతు పేరు ధరావత్ మోతీలాల్. నూతన్‌కల్ మండలం మాచినపల్లి. తనకున్న నాలుగెకరాల్లో పత్తి, వరిని సాగుచేస్తున్నారు. గత ఖరీఫ్ నుంచి పంట రుణాల కోసం బ్యాంకులను ఆశ్రయిస్తున్నా ఈ రోజు రేపు అంటూ బ్యాంకు సిబ్బంది తిప్పుతున్నారని.. శుక్రవారం కూడా బ్యాంకుకు వెళ్తే మళ్లీ ఏప్రిల్‌లో రమ్మంటున్నారని ఆయన 'ఈనాడు'తో ఆవేదన వ్యక్తం చేశారు. వరి నాట్లకు డబ్బులు లేకపోవడంతో ఇప్పటికే షావుకార్ల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకువచ్చానని.. బ్యాంకు అధికారులు కనికరించి తనకు రుణాన్ని మంజూరు చేయాలని కోరుతున్నారు.





భువనగిరిలో మెగా సీసీ కెమెరాల ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, సీపీ భగవత్, అమరేందర్‌గౌడ్, తదితరులు

భద్రతకు వినూత్న పంథా

వినూత్న పోలీసింగ్ విధానంతో పటిష్ఠ భద్రతకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారంలో భువనగిరిలో ఏర్పాటు చేసిన మెగా సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీపీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణాన్ని పూర్తిస్థాయిలో నిఘా నేత్ర వలయంలోకి తెచ్చేందుకు ప్రజాప్రతినిధులు రూ.25 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. -2లో



ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి...!

ప్రత్యేక శిక్షణ

.... వివరాలు 3వ పేజీలో



యాప్ ఉంటే పక్కా..
వివరాలిక పక్కా

- 'అసెట్స్ మ్యాపింగ్' పేరిట ప్రత్యేక కార్యక్రమం
- 69 రకాల ప్రభుత్వ, ప్రైవేటు వివరాలు
- అంతర్జాలంలో నమోదు
- త్వరలో అందుబాటులోకి రానున్న నూతన యాప్

ఈనాడు డిజిటల్, సూర్యాపేట

బదిలీపై కొత్త ప్రాంతానికి వెళ్తే ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిందే.

పిల్లల పాఠశాలల వివరాలు తెలుసుకోవాలంటే మరొకరి సాయం తీసుకోవాల్సిందే..

అంతేందుకు..

బదిలీ అయిన అధికారుల స్థానంలో కొత్త వారొస్తే అంతా గందరగోళమే. వచ్చినవారికి ఆ ప్రాంతం గురించి తెలుసుకునేందుకు కనీసం ఆరు నెలలు సమయం పడుతుంది. గ్రామాల వివరాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు.. వాటి ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలు.. తదితర వివరాలు తెలుసుకోవాలంటే ఇతరులపై ఆధారపడాల్సిందే. ఈ సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఒక యాప్‌ను రూపొందిస్తోంది. అదే 'అసెట్స్ మ్యాపింగ్.' ఇది జిల్లా జ్ఞాన, ఆవిష్కరణ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే వినూత్న కార్యక్రమం. త్వరలో కార్యరూపం దాల్చనుంది. ఈ అంశంపై 'ఈనాడు' అందిస్తున్న ప్రత్యేక కథనం.

అన్నీ అంతర్జాలంలోనే..

అసెట్స్ మ్యాపింగ్ ద్వారా ద్వారా 69 విభాగాలకు చెందిన మొత్తం వివరాలను ప్రణాళిక శాఖ గతంలో అందుబాటులోకి తెచ్చిన 'భువన్' యాప్‌లో నమోదు చేస్తారు. గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే అన్ని రకాల సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వాటి స్థలాలు, కార్యాలయాల్లో (మిగతా 7లో)



కెప్టెన్ మళ్లీ ఉత్తమే

- టీపీసీసీ అధ్యక్షుడిగా కొనసాగింపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాహుల్
- కోమటిరెడ్డి సోదరులకు మరోసారి భంగపాటు

ఈనాడు, నల్గొండ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన హుజూర్‌నగర్ శాసనసభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఉత్తర్వులు జారీ చేశారు. చాలాకాలంగా ఈ పదవీపై ఆశలు పెట్టుకున్న కోమటిరెడ్డి సోదరులకు మరోసారి భంగపాటు ఎదురైంది. గతేడాది రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జీగా బాధ్యతలు చేపట్టిన రామచంద్ర కుంతియా వచ్చే ఎన్నికల వరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కు ఉత్తమ్‌కుమార్‌రెడ్డియే 'కెప్టెన్'అని బహిరంగంగానే ప్రకటించారు. దీంతో కోమటిరెడ్డి సోదరులతో పాటూ వారి అనుచర వర్గం ఏఐసీసీ ఇన్‌ఛార్జీనే గుర్తించం అని వెల్లడించారు. అన్ని కుదిరితే ఈ ఏడాది చివరికే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని ఓ వైపు ముమ్మర ప్రచారం కొనసాగుతున్న దృష్ట్యా ఉత్తమ్ వైపే అధిష్ఠానం మొగ్గు చూపడంతో భవిష్యత్తు కార్యాచరణలో కోమటిరెడ్డి సోదరులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల టీపీసీసీ నియమించిన భువనగిరి, మునుగోడు నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌ఛార్జీలను మేం గుర్తించడం లేదంటూ.. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. అధిష్ఠానం ఆదేశిస్తే మునుగోడు నియోజకవర్గంలో తాను పోటీ చేయడంతో పాటూ భువనగిరి (మిగతా 7లో)

కారు ఢీకొని మహిళ దుర్మరణం


అరుణ (పాత చిత్రం)

గూడూరు(బీబీనగర్), న్యూస్‌టుడే: బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారి 163పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. . యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామానికి చెందిన మాయకోటి అరుణ (50) తన కుమారుడు భరత్‌కుమార్ ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్తుండగా గూడూరు టోల్‌ప్లాజా సమీపంలో వెనకాల నుంచి వేగంగా వచ్చిన కారు (టీఎస్ 08 ఎఫ్‌జె 7977) ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం వెనకాల కూర్చున్న అరుణ రోడ్డుపై పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అరుణ మృతిచెందారు. ఈ మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆసుపత్రిలో విషాదఛాయలు

భువనగిరి నేరవిభాగం: గూడూరు టోల్‌ప్లాజా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరుణ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తన కళ్ల ముందే తన తల్లి చనిపోవడంతో కొడుకు కన్నీరుమున్నీరుగా ఆసుపత్రిలో విలపించారు. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

భువనగిరి నేరవిభాగం న్యూస్‌టుడే: భువనగిరి పట్టణ శివారులోని సూర్యవంశీ స్పిన్నింగ్‌మిల్ సమీపంలో గల బైపాస్ రోడ్డులో శనివారం ఆర్టీసీ బస్సు అదుపు తప్పి గుంతలోకి దూసుకుపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ డిపోకు చెందిన బస్సు ఉప్పల్ నుంచి జనగామ వైపు వెళ్తుంది. ఈ క్రమంలో పట్టణంలోని బైపాస్ రోడ్డును దాటుతుండగా ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

కాళేశ్వరం కాలువలో నీళ్లొచ్చేందుకు సహకరించాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే : చౌటుప్పల్ డివిజన్‌లోని 12 గ్రామాల పరిధిలో 867 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలోని 80,000 ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ తెలిపారు. భూ సేకరణ కోసం రైతులను ఒప్పించేందుకు శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో పంతంగి, లింగోజీగూడెం గ్రామాల రైతులతో ఆయన సమావేశం జరిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ సంవత్సరం జూన్ నాటికి కాలువల ద్వారా రైతుల పొలాలకు నీళ్లందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సూరజ్‌కుమార్ వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించే కాలువలు తవ్వడానికి వలిగొండ మండలంలో 216 ఎకరాలు, భూదాన్ పోచంపల్లి మండలంలో 13 ఎకరాలు, రామన్నపేట మండలంలో 304 ఎకరాలు, చౌటుప్పల్ మండలంలోని నేలపట్లలో 100 ఎకరాలు, జైకేసారంలో 89 ఎకరాలు, పంతంగిలో 101 ఎకరాలు, లింగోజీగూడెంలో 41 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. నేలపట్లలో రైతులు ఎకరానికి రూ.6.75 లక్షలు, వలిగొండ మండలం పహిల్వాన్‌పురంలో ఖుష్కి భూమికి రూ.6.20 లక్షలు, ధర్మారెడ్డిపల్లిలో తరి భూమి రూ.9లక్షలు నష్టపరిహారం స్వీకరించి భూమిని అప్పగించేందుకు స్వచ్ఛందంగా అంగీకరించారని చెప్పారు. ఈ మండలంలోని భూములు జాతీయ రహదారికి సమీపంగా ఉన్నందున పంతంగిలో ఎకరానికి రూ.14 లక్షలు, లింగోజీగూడెంలో రూ.17 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని ఆర్డీవో తెలిపారు. రైతులు సహకారం అందించాలని కోరారు. ఈ ప్రతిపాదనకు రెండు గ్రామాల రైతులు సుముఖత వ్యక్తం చేయలేదు. తమ జీవనాధారం ఈ భూములేనని, తాము విలువైన భూములను కాళేశ్వరం కాలువల కోసం ఇస్తే నష్టపోతామని తెలిపారు. తగినంత పరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరారు. పరిహారం విషయంలో ఒప్పందం కుదరకపోవడంతో ఈనెల 11న జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతులతో సమావేశం జరపాలని నిర్ణయించారు. తహసీల్దార్ షేక్ అహ్మద్ పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్

కారు బోల్తా.. వ్యక్తి మృతి

తిమ్మాపురం(బొమ్మలరామారం), న్యూస్‌టుడే : కారు బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌కు చెందిన ఆదినారాయణ(42) వృత్తిరీత్యా భవన నిర్మాణ గుత్తేదారు తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఆదినారాయణ ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు తిమ్మాపూరం గ్రామ పరిధిలో రోడ్డు పక్కన గుంతలో పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ వెల్లడించారు.

శాంతి వెంటే ప్రగతి: ఎంపీ

ఆలేరు, భువనగిరిల్లో మెగా సీసీ కెమెరాలు ప్రారంభం


భువనగిరిలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ నర్సయ్య

భువనగిరి, ఆలేరు-న్యూస్‌టుడే: శాంతి ఉన్న చోటనే ప్రగతి సాధ్యమని ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలో శనివారం భువనగిరి పట్టణంలో, ఆలేరు ఠాణాలో పోలీసులు ఏర్పాటు చేసిన మెగా సీసీ కెమెరాలను ఆయన విప్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, రాచకొండ సీపీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. వినూత్న పోలీసింగ్ విధానంతో పటిష్ఠ భద్రతకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. వంద మంది పోలీసులు చేసే పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుందన్నారు. భవన నిర్మాణానికి, లే అవుట్ అనుమతి ఇచ్చే ముందు సీసీ కెమెరాను తప్పనిసరి అన్న నిబంధనను అమల్లోకి తేవాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ పోలీసింగ్‌లో ప్రజలను భాగస్వామం చేసేందుకు నేను సైతం కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తున్నట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లా ఏర్పాటు చేస్తున్నట్లుగానే ప్రతి ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని భువనగిరి నుంచి ప్రారంభిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో నూరుశాతం మండలాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఘనత యాదాద్రి జిల్లాకు, రాష్ట్రంలో మొదటగా నూరుశాతం గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఘనత ఆలేరు మండలానికి దక్కిందని చెప్పారు. భువనగిరి పట్టణంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, వ్యాపారుల సహకారంతో రూ.38 లక్షల వ్యయంతో 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు పోలీసు వ్యవస్థనే వేలెత్తి చూపకుండా శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను ప్రజలు కూడా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేర పరిశోధన, నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. డీసీపీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భువనగిరి జోన్ పరిధిలోని అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో 100 సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్‌పెక్టర్ శంకర్, కమిటీ సభ్యులను వక్తలు ప్రశంసించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.40 లక్షలు విరాళాలను అందజేసిన దాతలను సన్మానించారు.


ఆలేరులో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్, ప్రభుత్వ విప్ సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

మరో 25 లక్షల విరాళం

పట్టణాన్ని పూర్తి నిఘా నేత్ర వలయంలోకి తెచ్చేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చారు. ఇప్పటికే తన నిధుల నుంచి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మరో రూ.10 లక్షలు ఇస్తున్నట్లు లేఖను సీపీకి అందించారు. ఎంపీ నర్సయ్యగౌడ్ తన కోటా నిధుల నుంచి రూ.10 లక్షలు, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి రూ.5 లక్షలను ఇస్తున్నట్లు ప్రకటించారు.

జిల్లాకు గర్వకారణం

ఆలేరు ఠాణాలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో సీసీ కెమెరాల ఏర్పాటులో జిల్లా మొదటిదిగా ఉండడం గర్వకారణమని చెప్పారు. భూదస్త్రాల ప్రక్షాళనతో పాటు పోలీసుశాఖ పరంగా జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడం సంతోషమన్నారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ అమరేందర్‌గౌడ్, భువనగిరి పుర అధ్యక్షురాలు లావణ్య, ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, ఎస్.శ్రీనివాసాచార్యులు, రషీద్, ఏఆర్ ఏసీపీ శ్రీనివాసరావు, పట్టణ ఇన్స్‌పెక్టర్ శంకర్, సీఐ గుట్ట సీఐ ఆంజనేయులు, భువనగిరి రక్షణ, భద్రత సంక్షేమ సంఘం అధ్యక్షుడు పసుపునూరి మనోహర్, భువనగిరి శ్రీనివాస్, ఎడమ బాలకృష్ణ, దొంత లక్ష్మణ్, ఆలేరు జడ్పీటీసీ సభ్యుడు బొట్ల పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: మండల పోలీస్‌స్టేషన్‌ను చౌటుప్పల్ ఏసీపీ రమేష్‌జాదవ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీట్ అనుమానితుల రికార్డులు పరిశీలించామన్నారు. నేరాల అదుపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. ఈనెల 12 వరకు పోలీస్‌స్టేషన్‌ల తనిఖీలు జరుగుతాయని తెలిపారు. మండల పరిధిలోని 700 మందికి ఎమ్మెల్యే సహకారంతో శిరస్త్రాణాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలో లైసెన్స్ మేళాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.


వాహనాలను పరిశీలిస్తున్న ఏసీపీ

సమాజ సేవలో ఇన్నర్‌వీల్ క్లబ్

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయిలో ఇన్నర్‌వీల్ క్లబ్ సేవలు దశ దిశలా విస్తరిస్తున్నాయని ఆ సంస్థ డిస్ట్రిక్ ఛైర్మన్ జానకిమోహన్ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, హన్మాపురం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆమె సందర్శించారు. క్లబ్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలను కల్పించి హ్యాపీ పాఠశాలలుగా తీర్చి దిద్దడం అభినందనీయమని ఆమె క్లబ్ సభ్యులను ప్రశంసించారు. భువనగిరి క్లబ్ కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలను అందుకోవడం గర్వంగా ఉందన్నారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ సి. జయశ్రీ, లిటరీసీ కో ఆర్డినేటర్ బండారు జయశ్రీ మాట్లాడుతూ గతంలో పట్టణ, మండలంలోని పలు పాఠశాలలో మంచి నీటి సౌకర్యం, పేద విద్యార్థులకు రాత పుస్తకాలు, బూట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు కొండ స్వామి, అన్మగంటి వెంకటేశం, కార్యదర్శి లావణ్య, సభ్యులు అరుణ, సబిత, డాక్టర్ అనసూయ, వెంకమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను సందర్శించిన జానకిమోహన్, తదితరులు

అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు

- ❖ మెదడులో తలెత్తిన సమస్యతోనే ఆదినారాయణరెడ్డి ఆకస్మిక మృతి
- ❖ శవపరీక్ష నివేదికలో వెల్లడి


ఆదినారాయణరెడ్డి ఇంటి వద్ద శోకసంద్రంలో బంధుగణం

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియాలో డిసెంబర్ 25న మృతి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కోన ఆదినారాయణరెడ్డి మృతదేహాన్ని శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఆయన స్వగ్రామం నేరేడుచర్ల మండలంలోని ఇంజంవారిగూడెం తీసుకొచ్చారు. బంధుగణం, గ్రామస్థులు, స్నేహితులు అధిక సంఖ్యలో హాజరై అశ్రునయనాలతో అతడికి అంతిమ వీడ్కోలు పలికారు. నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదినారాయణరెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆదినారాయణరెడ్డి భార్య శిరీష తన భర్త మరణాన్ని దిగమింగలేక అచేతనంగా మృతదేహం వద్ద కూర్చుండిపోవడం చూపరులను కంటతడి పెట్టించింది. తల్లిదండ్రులు వెంకటరెడ్డి, సరోజనమ్మ తమ కుమారుడి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆదినారాయణరెడ్డి మృతికి కారణం పోస్టుమార్టమ్ నివేదికలో వెల్లడైందని ఎంపీ సుఖేందర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. మెదడులో రక్త ప్రసరణకు సంబంధించి తలెత్తిన ఇబ్బంది వల్లే అతడు ఆకస్మిక మరణానికి గురైనట్లు చెప్పారు. తహసీల్దారు జి.కృష్ణ, ఈవోఆర్డీ జ్యోతిలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, తెరాస నాయకులు కొంజేటి జ్యోతిబాబు, చెన్నబోయిన సైదులు, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాళోతు మోతీలాల్, చింతమళ్ల సైదులు, వల్లపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆదినారాయణరెడ్డి మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, తదితరులు

సైదన్నా.. వసతులేవన్నా..?

- జాన్‌పహాడ్ దర్గా వద్ద కనిపించని కనీస వసతులు
- అవస్థలు పడుతున్న భక్తులు
- ఆదాయాన్ని జేబులో వేసుకుంటున్న వక్ఫ్‌బోర్డు

జాన్‌పహాడ్ సైదన్న సన్నిధి వసతుల లేమితో సతమతమవుతోంది. కనీస సౌకర్యాలు లేకపోవటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వక్ఫ్‌బోర్డుకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ వసతుల కల్పనపై లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దర్గాను సందర్శించే మహిళలు ఆరుబయట స్నానం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నా అధికారులు పట్టించుకోకపోవటం గమనార్హం. పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే



జాన్‌పహాడ్ దర్గా వద్ద సరైన వసతులు లేక ఆరుబయట చెట్ల కింద వంటలు చేస్తున్న భక్తులు (పాతచిత్రం)

సమస్యలకు నెలవు

ఏటా లక్షలాది రూపాయల ఆదాయం దర్గాకు వస్తున్నా వసతుల కల్పనకు అధికారులకు మనసొప్పటం లేదు. ప్రతి శుక్రవారం దర్గాను సందర్శించే భక్తులకు కనీసం తాగునీటి సదుపాయం కూడా లేదు. ప్రైవేటు మంచినీటి శుద్ధి కేంద్రాల నుంచి నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవు. ఫలితంగా దర్గా పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. భక్తులు రాత్రిపూట నిద్రించటానికి కనీసం షెడ్లు నిర్మించాలనే ఆలోచన వక్ఫ్‌బోర్డు అధికారులకు రాకపోవటం గమనార్హం. దక్కన్ సిమెంటు పరిశ్రమ ఆర్థిక సహాయంతో మంచినీటి సరఫరాకు నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకులో ఇప్పటివరకు నీటిని నింపిన దాఖలాలు లేవు. కందూరు చేసిన భక్తులు.. భోజనాలు చేసిన తర్వాత వదిలేసిన విస్తర్లు, మిగిలిపోయిన వ్యర్థాలనూ సిబ్బంది తొలగించటం లేదు.

సఫాయిబావి పవిత్రత ఏదీ?

దర్గాను సందర్శించే భక్తులు తప్పనిసరిగా స్నానమాచరించడానికి ఉపయోగించే సఫాయిబావి పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. మహిళలు స్నానం చేసిన తర్వాత ఆరుబయటే వస్త్రాలు మార్చుకోవాల్సిన దుస్థితి. దిగుడు బావి కావడం వల్ల నీరు మురికిగా మారి భక్తులకు అసౌకర్యంగా మారుతోంది. బావి నుంచి నీటిని మోటార్ల ద్వారా ట్యాంకులలోకి నింపి, స్నానపు గదులు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.



జాన్‌పహాడ్ దర్గా

ఆక్రమణదారుల చేతిలో దర్గా స్థలాలు

భవిష్యత్తులో అవసరాల నిమిత్తం, దర్గా అభివృద్ధికి 18 ఎకరాలను అప్పట్లో కేటాయించారు. ప్రస్తుతం ఐదు ఎకరాలలోపు స్థలం మాత్రమే వక్ఫ్‌బోర్డు చేతిలో ఉంది. మిగతా భూమి ఆక్రమణదారులు కబ్జా చేసి వసతిగృహాలను నిర్మించుకొని అద్దెలకు ఇచ్చుకుంటూ ఆదాయం గడిస్తున్నారు. కబ్జాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. పదేపదే సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ నిజాలను నిగ్గుతేల్చకుండా కబ్జాలకు పరోక్షంగా సహకరిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శాశ్వత సౌకర్యాలను కల్పించాలి

గన్నె సైదా, ఎంపీటీసీ సభ్యుడు, జాన్‌పహాడ్



ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవం జరిగేటప్పుడు తాత్కాలిక సౌకర్యాలను కల్పించి అధికారులు మమ అనిపిస్తున్నారు. ఆదాయంపై ఉన్న శ్రద్ధ వసతుల కల్పనపై లేకపోవటం శోచనీయం. భక్తుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించటానికి మరుగుదొడ్లు, స్నానపుగదులు నిర్మించాలి. సఫాయి బావి వద్ద ట్యాంకులను ఏర్పాటు చేయాలి. రాత్రిపూట భక్తులు నిద్రించటానికి వసతిగృహాలు నిర్మించాలి. దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటానికి పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలి. ఆక్రమణలను నిగ్గుతేల్చి దర్గా ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి.

ప్రతిపాదనలు పంపించాం

ఫయాజుద్దీన్, ఉమ్మడి నల్గొండ జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్

దర్గా వద్ద శాశ్వత సౌకర్యాల కోసం గతంలోనే ప్రతిపాదనలు పంపించాం. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. ప్రస్తుతం ఉర్సు ఉత్సవాల కోసం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులు తెలిపారు. దర్గా భూముల ఆక్రమణలపై సర్వే చేసి భూములను వెలికితీయాలని రెవెన్యూ అధికారులను కోరాం.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం కావాలి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రజల దృష్టి సారించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. ప్రజా సైన్స్ వేదిక ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె వస్త్రం సంచులను ఆవిష్కరించి మాట్లాడారు. పాలిథిన్ సంచులతో ఆహార పదార్థాలు విషతుల్యంగా మరే అవకాశం ఉందన్నారు. బట్ట, జనపనారతో తయారు చేసిన సంచులను వినియోగించి పర్యావరణానికి తోడ్పాటు అందించాలని కోరారు. వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ వేదిక ఆధ్వర్యంలో ఈవిషయమై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. వేదిక ఆధ్వర్యంలో లక్ష గుడ్డ సంచులను నామమాత్రపు ధరకు విక్రయిస్తామన్నారు. తాము చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిట్ట భాస్కర్ రెడ్డి, చిలకమారి గణేష్, దాసరి శ్రీనివాస్, చింతల సాయిబాబా, మల్లారెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.



సంచులను పరిశీలిస్తున్న కలెక్టర్ అనితా రామచంద్రన్

పిల్లలు బడిలోనే ఉండాలి

భువనగిరి: తల్లిదండ్రులు 18ఏళ్లలోపు చిన్నారులతో ఎలాంటి పనులు చేయించకుండా విద్యనభ్యసించేందుకు పాఠశాలలకు పంపాలని కలెక్టర్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ, పోలీసుశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి ఆరునెలలకోసారి 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రుల సంరక్షణలేని చిన్నారులకు పునరావాసం కల్పిస్తామన్నారు. ఎక్కడైనా పిల్లలతో పని చేయిస్తున్నట్లు తేలితే చర్యలుంటాయని హెచ్చరించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతితో నడిచే వసతి గృహాలను విధిగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరు సమన్వయంతో పని చేసి బాలకార్మికులులేని జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో మహేందర్ రెడ్డి, సీడబ్ల్యూసీ డిప్యూటీ ఛైర్మన్ నిమ్మయ్య, జిల్లా సంక్షేమ అధికారి శారద, కార్మికశాఖ అధికారి శ్రీనివాస్ రావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు తుట్టెలు

- చౌక బియ్యంలో పురుగులు
- తిరస్కరించిన వినియోగదారులు
- బాలాజీనగర్‌లో స్థానికుల ఆందోళన

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీఏపల్లి మండలంలోని పలు దుకాణాలకు జనవరి మాసానికి సరఫరా చేసిన పీడీఎస్ బియ్యంలో తుట్టెలు కట్టి.. పురుగులు ఉండటంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. శనివారం పీఏపల్లి ఆవాస గ్రామం బాలాజీనగర్‌లోని చౌకధరల దుకాణంలో పురుగులున్న బియ్యంను పంపిణీ చేస్తుండటంతో స్థానిక గిరిజనులు దుకాణం ఎదుట ఆందోళనకు దిగారు. నాసిరకం బియ్యం ఎలా తింటారని డీలరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చౌక దుకాణానికి సరఫరా చేసిన 106 క్వింటాళ్ల బియ్యమంతా తుట్టెలు కట్టి పురుగులు ఉండటంతో మాకొద్దని తిరస్కరించారు. ఓ వైపు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం పంపిణీ చేస్తున్నామని చెబుతుండగా మరోవైపు పురుగులు ఎలా వచ్చాయని, తినేదెట్లా అని ప్రశ్నించారు. వెనక్కి తీసుకొని నాణ్యమైన బియ్యాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రెండురోజుల క్రితం పీఏపల్లి మండల కేంద్రానికి చెందిన దుకాణం నెం. 18లోనూ ఇలాంటి బియ్యం రావడంతో స్థానికులు కొందరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు బియ్యం చూపించి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే'తో తహసీల్దార్ ఏఆర్. నాగరాజు మాట్లాడుతూ.. మండలంలోని కొన్ని దుకాణాలలో నాసిరకం బియ్యం వచ్చాయని మాదృష్టికి వచ్చిందని, ఆయా బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయవద్దని ఆదేశించామన్నారు. తిరిగి గోదాముకు పంపించి గోదాము డీటీసీఎస్‌తో మాట్లాడి నాణ్యమైన బియ్యం తెప్పించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు.



బియ్యంలో పురుగులు



బాలాజీనగర్‌లో తుట్టెలు కట్టిన బియ్యంను చూపిస్తున్న వినియోగదారులు

పురుగుల అన్నం ఎలా తినాలి..?

మేఘావత్ ద్వాళి, బాలాజీనగర్



చౌక బియ్యం కోసం మా తండాలోని రేషన్‌దుకాణానికి వస్తే బియ్యంలో తుట్టెలు, పురుగులే ఉన్నాయి. ప్రభుత్వం ఒకవైపు మంచిబియ్యం ఇస్తున్నామని చెబుతుంటే.. గ్రామాలలో మాత్రం ఇలాంటి పురుగుల బియ్యం సరఫరా చేస్తున్నారు. ఎలా తినాలి..? వీటిని తింటే కడుపునిండటమేమో గాని రోగాల బారిన పడతాం. అధికారులు స్పందించి ఈ బియ్యాన్ని వెనక్కి తీసుకుని మంచి బియ్యం పంపిణీ చేయాలి.

ఆలేరు

అర్హులకు గుర్తింపు కార్డులు

గుండాల, న్యూస్‌టుడే : అర్హత ఉన్నవారికి గుర్తింపుకార్డులు అందజేస్తామని ఎక్సైజ్ ఎస్సై సుధీర్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని సీతారాంపురంలో గుర్తింపు కార్డులకు దరఖాస్తులు చేసుకున్న గీత కార్మికులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మాటూరి శేఖర్, కాషయ్య, ప్రభాకర్, శ్రీను, శ్రీశైలం, మల్లేషం, రాములు, రవి పాల్గొన్నారు.

10న మండల పరిషత్ సమావేశం

ఆలేరు, న్యూస్‌టుడే : ఆలేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 10న జరుగుతుందని ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస్ శనివారం చెప్పారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30కు ఎంపీపీ కె.అనసూర్య అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతోందని, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

నూనెగూడెం(గుండాల), న్యూస్‌టుడే : గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీమాస్ ప్రతినిధి మద్దెపురం రాజు అన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, గౌరవ గృహాల పెండింగ్ బకాయిలు గుర్తించామని, ఉపాధిహామీ కూలీ వేతనాలు సైతం బకాయిలు ఉన్నాయని వాటన్నింటిని సత్వరమే చెల్లించాలన్నారు.

గడ్డివాముల దగ్ధం

తుర్కలశాపురం(గుండాల), న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధమైన సంఘటన తుర్కలశాపురంలో చోటు చేసుకుంది. బాధితుడు ఇమ్మడి దశరథ తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ బావి వద్ద ఉన్న రూ.50 వేల విలువ చేసే గడ్డివాముకు శుక్రవారం అర్ధరాత్రి నిప్పంటుకోవడంతో పూర్తిగా కాలిబూడిదైంది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజిన్‌ను తీసుకొచ్చి మంటలను ఆర్పివేశారు.

మల్కాపూర్(తుర్కపల్లి), న్యూస్‌టుడే : మల్కాపూర్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం సంభవించింది. గ్రామానికి చెందిన కనకుంట్ల స్వామికి చెందిన గడ్డివాము కాలిబూడిదైంది. సమీపంలోని విద్యుత్తు నియంత్రిక నుంచి మంటలు వచ్చి కిందపడ్డాయి. ఎండిపోయిన గడ్డి నియంత్రిక చుట్టూ ఉండటంతో నిప్పంటుకుంది. దగ్గర్లోనే ఉన్న 200 మోపుల గడ్డివాము కూడా పూర్తిగా కాలిపోయింది.

మాలధారణ భక్తుల ప్రత్యేక పూజలు

రఘునాథపురం (రాజపేట), న్యూస్‌టుడే : మండలంలోని రఘునాథపురం శివారులోగల రామస్వామి గుట్టపై వెంకటేశ్వరస్వామి మాలధారణ భక్తులతో శనివారం ప్రత్యేకపూజలు జరిగాయి. గుట్టపై కొలువైన ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, ఆంజనేయస్వామికి ఆకుపూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు ఉచిత బస్‌పాస్ మేళా

కొలనుపాక(ఆలేరు), న్యూస్‌టుడే : కొలనుపాకలో ఆదివారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా జరుగుతోందని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు టి.చక్రధర్‌రెడ్డి చెప్పారు. కొలనుపాక, రాఘవపురం గ్రామాలకు చెందిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు లయన్స్‌క్లబ్ సమావేశం

ఆలేరు: ఆలేరు లయన్స్‌క్లబ్ ఇన్‌స్టాలేషన్ సమావేశం ఆదివారం జరుగుతోందని ఆ సంస్థ అధ్యక్షుడు బేతి రాములు చెప్పారు. స్థానిక జీడికల్ రోడ్డులో గల లయన్స్ భవనంలో ఉదయం 11గంటలకు ప్రారంభంకానున్న సమావేశానికి సంస్థ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

ఆలేరు, న్యూస్‌టుడే : ఆలేరు ప్రజలకు సౌకర్యంగా పనిచేస్తూ అన్నివర్గాల మన్ననలను పొందిన ఎస్సై నర్సింహులు అని ప్రభుత్వవిప్ సునీత, పోలీసు కమిషనర్ భగవత్ చెప్పారు. పారదర్శకంగా పని చేస్తూ రూ.42లక్షల ప్రజా విరాళాలతో 240 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్సై నర్సింహులును ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, డీసీపీ రాంచంద్రారెడ్డి, ఏసీపీ శ్రీనివాసాచార్యులు, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు సుమలత, డా.పోరెడ్డి రంగయ్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమాచారం

తుర్కపల్లి న్యూస్‌టుడే: చినలక్ష్మాపూర్, వాసాలమర్రి గ్రామాలలో ఆదివారం విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక బిల్లు కౌంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ సత్యాచారి కోరుతున్నారు.

బిందువే మొక్కలకు ఆదరువు

నీటి ఎద్దడిని అధిగమించేందుకు బిందు సేద్యమే పరిష్కారం



బిందు సేద్యం ద్వారా సాగవుతున్న వంగ తోట

ఆలేరు – న్యూస్‌టుడే

ఆలేరు నియోజకవర్గ రైతాంగం వరుసగా ఏర్పడుతున్న కరవు పరిస్థితులతో సతమతం అవుతున్నారు. దీంతో ప్రజలు, ముఖ్యంగా రైతులకు నీటి ఆవశ్యకత కళ్లకు కడుతోంది. ఏటికేడు తాగునీటి కొరత తీవ్రమవుతుండడంతో నీటి పొదుపు పద్ధతులను ఆచరించాల్సిన ఆవశ్యకత ఏర్పడుతోంది. సాగునీటి సమర్థ వినియోగానికి బిందు, తుంపర సేద్యం పద్ధతులను ఆచరించడం తప్పనిసరిగా మారుతోంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎర్రనేలలు 58శాతం, నల్లరేగడి 24శాతం, లేటరైట్, ఒండ్రు, ఇసుక, చౌడునేలలు 15 శాతం, 3 శాతం ఇతర రకాల నేలలు ఉన్నాయి. సగటు వర్షపాతం 827మిల్లీ మీటర్లుగా ఉంది. లభిస్తున్న నీటిలో 65శాతం సాగు కోసం, 4శాతం తాగునీటి కోసం, 0.4శాతం పరిశ్రమల కోసం వినియోగిస్తున్నారు. మొత్తం నీటి లభ్యతలో 70శాతం లోపే నీటిని వాడుతున్నారు. దీంతో వర్షపునీటి వినియోగ సామర్థ్యం పెరగాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనల ప్రకారం బిదు సేద్యం ద్వారా 40-50శాతం సాగునీరు, తుంపర సేద్యం ద్వారా 20-30శాతం, ప్లాస్టిక్ మల్చింగ్ షీట్లతో 20-30శాతం, కాలువలకు లైనింగ్ తదితరాలతో 20-25శాతం నీరు ఆదా అవుతోంది. వరి సహా అన్ని రకాల పంటలకు బిందు సేద్యంతో నీటిని పారించే వీలుండడం, ప్రభుత్వం రాయితీపై పరికరాలు ఇస్తుండడంతో బిందు సేద్యం సాగుపట్ల రైతులు ఆసక్తిని కనబర్చుతున్నారు. బిందు సేద్యంతో నీటిపొదుపుతోపాటు పంటలకు చీడపీడల తాకిడి తగ్గుతోంది. ఎరువుల సమర్థ వినియోగంతోపాటు అధిక దిగుబడి సాధ్యమవుతోంది. కానీ ఆలేరు నియోజకవర్గంలో బిందుసేద్యం విధానంలో సాగవుతున్న పంటలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. శాస్త్రవేత్తల సూచనల ప్రకారం బిందు, తుంపర సేద్యం కనీసం 60 శాతం పంట భూములకు విస్తరిస్తేనే ప్రయోజనాలు అధికంగా ఉంటాయి. ఆ దిశగా రైతులు దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది.



డ్రిప్ సిస్టమ్‌ను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

బిందు సేద్యానికి ప్రోత్సాహకాలు

- డ్రిప్‌లో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీలకు 90, ఓసీలకు 80శాతం రాయితీ అమలులో ఉంది.
- ఆలేరు క్లస్టర్ పరిధిలో రాజపేట, తుర్కపల్లి, ఆలేరు, యాదగిరిగుట్ట మండలాల్లో ఈసారి 700 ఎకరాలలో పండ్ల తోటలు, 700 ఎకరాలలో కూరగాయల సాగు లక్ష్యంగా నిర్ణయించారు.
- ఆలేరు మండలంలో పండ్లతోటలు 180 ఎకరాలు, కూరగాయల పందిళ్లు 30 ఎకరాలు, రాజపేటలో 190, 75, యాదగిరిగుట్టలో 100, 100, తుర్కపల్లిలో 230, 500 ఎకరాల చొప్పున లక్ష్యంగా నిర్ణయించారు.
- చిన్న, సన్నకారు రైతులు మాత్రమే రాయితీకి అర్హులు. అంటే 5 ఎకరాల లోపు భూమి ఉండాలి. జాబ్‌కార్డు కలిగి ఉండాలి.
- పండ్ల తోటల సాగుకు గరిష్ఠంగా 5 ఎకరాలు, కూరగాయల సాగుకు 20 గుంటలకు మాత్రమే రాయితీ వర్తిస్తోంది.
- అర్ధ పందిరి కూరగాయల సాగు ప్రాజెక్టు ఖరీదు లక్ష రూపాయలు. ఇందులో 90రాతి కడీలు, ఫెన్సింగ్ తీగ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.
- నేల రకాన్ని బట్టి మామిడి, బత్తాయి, సీతాపలం, తెలంగాణ ఆపిల్ తదితర రకాలను సాగు చేయొచ్చు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎం.కమలాకర్, హెచ్ఈవో, ఆలేరు క్లస్టర్



వరి, పత్తి పంటల సాగుకు బదులు స్వల్ప పెట్టుబడులు, తక్కువ నీటితో సాగయ్యే ఉద్యావన తోటల పెంపకానికి, కూరగాయల పందిళ్ల సాగుపై రైతులు ఆసక్తి పెంచుకోవాలి. స్వల్ప ఖర్చుతోపాటు ఎక్కువ ఆదాయం వస్తోంది. ఇందుకు ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీలను అందిస్తోంది. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

12 మంది బైండోవర్



పుట్టగూడెం వారిని తహసీల్దారు రామమూర్తి ఎదుట బైండోవర్ చేస్తున్న ఆబ్కారీ సీఐ మాధవరావు

రాజపేట, న్యూస్‌టుడే : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పన్నెండు మంది వ్యక్తులను తహసీల్దారు చెన్నోజు రామమూర్తి ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఆబ్కారీ శాఖా సీఐ టి.మాధవరావు తెలిపారు. పుట్టగూడెంకు చెందిన బూక్యా మంగీ, మాడావత్ గోపాల్, ఎం.తులసీరామ్, శ్రీను, ధీరావత్ చంద్రమ్మ, రఘునాథపురానికి చెందిన కీసర బాలనర్సయ్య, కొమ్మగాని మైసయ్య, బత్తిని బలరాం, డొంకెన బలరాం, కొండం రాజు, బొందుగులకు చెందిన డొంకెన అనసూర్య, కె.సాయిలు ఉన్నారని సీఐ వివరించారు. గత సంవత్సరం బైండోవర్ చేసిన వీరికి ఏడాదికాలం ముగియడంతో తిరిగి ఈ చర్యకు పూనుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌సీ రషీక్, పీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

తుర్కపల్లి, న్యూస్‌టుడే : తుర్కపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం టీమాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. సంక్రాంతి ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విజేతలకు టీమాస్ నాయకులు బహుమతులు అందజేశారు. పోతరాజు జహంగీర్, వెంకటేశ్‌గౌడ్, లింగయ్య, సాయితేజ, మజీద్, దుర్గయ్య, కమలమ్మ, లింగారెడ్డి పాల్గొన్నారు.

సేవలోని పరమార్థాన్ని గ్రహించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సాంబశివరావు

దాతారుపల్లి (యాదగిరిగుట్ట పట్టణం), న్యూస్‌టుడే : సేవలోని పరమార్థాన్ని విద్యార్థి దశలోనే గ్రహిస్తే దేశంపై గౌరవం, సమాజంపై బాధ్యత పెరుగుతోందని, ఆ నినాదంతోనే ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాంబశివరావు పేర్కొన్నారు. యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దాతారుపల్లిలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎప్పుడు పుస్తకాలతో కుస్తీ పట్టడమే కాకుండా ప్రజలకు సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం శ్రమదానం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచి అయిలయ్య, పీవో జిల్లా నర్సింహ, మల్లేశం, బిక్షపతి, బాలయ్య, నాగరాజు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సరకుల పంపిణీ



ఈ పోస్ యంత్రం ద్వారా రేషన్ సరకుల పంపిణీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ జె.నర్సింహ

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఈ పోస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ త్రాసులను ప్రవేశపెట్టడంతో లబ్ధిదారులకు సరకుల పంపిణీలో అక్రమాలు లేకుండా పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 1వ చౌకధరల దుకాణంలో ఎలక్ట్రానిక్ త్రాసు, ఈ పోస్ యంత్రాల ద్వారా సరకుల పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని 25 రేషన్ దుకాణాల్లో ఈ నెల నుంచి ఎలక్ట్రానిక్ త్రాసు, ఈ పాస్ యంత్రాల ద్వారా సరకుల పంపిణీని జరుగుతోందని తెలిపారు. చెరుకు శ్రీను, ఏలూరి వెంకటేశ్వర్లు, గట్టు ఇస్తారి, శోభ, శివరాజయ్య, కనకయ్య పాల్గొన్నారు.

ఆలేరు

నేడు డీసీసీ అధ్యక్షుడు బిక్షమయ్యగౌడ్ రాక

మాదాపూర్(తుర్కపల్లి), న్యూస్‌టుడే : డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం మాదాపూర్ గ్రామానికి రానున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దమీది సత్యనారాయణగౌడ్ పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కాలమానిని ఆవిష్కరణ

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే : పీఆర్టీయూ రూపొందించిన కాలమానిని శనివారం గుట్టలో ఎంపీపీ స్వప్న, ఎంఈవో రాజరాములు ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతీ ఉపాధ్యాయులు ప్రణాళికగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. సాయిలు, భిక్షం, రేవంత్‌రెడ్డి, పుష్పరాణి, శ్రీనివాసులు, వెంకటేశ్, విద్యాసాగర్, సతీష్‌కుమార్, శంకర్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీకాంత్, నాగమణి పాల్గొన్నారు.


గుట్టలో కాలమానిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తుర్కపల్లి: మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. తెరాసకు గుణపాఠం చెప్పే సమయం దగ్గర పడిందని, రానున్న స్థానిక సంస్థలు, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణగౌడ్, ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, యశోబోయిన రాజయ్య, శంకర్‌నాయక్, చంద్రయ్య, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, దూప్‌సింగ్, మహేందర్‌రెడ్డి, రాజారాంనాయక్, రఘు, మహేష్ పాల్గొన్నారు.


తుర్కపల్లిలో..

మర్యాల(బొమ్మలరామారం), న్యూస్‌టుడే : డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ పేరున ఉన్న కాలమానిని శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శింగిర్తి మల్లేషం, సహకార సంఘం ఛైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశం, శ్రీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

'మందకృష్ణను తక్షణమే విడుదల చేయాలి'

రాజపేట, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు అలుపెరగని ఉద్యమాలు నిర్వహిస్తున్న మందకృష్ణను ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని, తక్షణమే విడుదల చేయాలని సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం దళితులపై కక్షసాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. అరెస్టును సీపీయూఎస్ఐ పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలవారు ఈ చర్యలను వ్యతిరేకించాలని దేవయ్య కోరారు.

పల్లె కబుర్లు

ఆలేరు – న్యూస్‌టుడే

కొల్లూరు : కొల్లూరుకు చెందిన ఆలె సత్తయ్యకు చెందిన పాడిగేదె శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధిత రైతు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆలేరు : ఆలేరులో శనివారం మాజీ ఎమ్మెల్యే కట్కూరి రాంచంద్రారెడ్డి(కేఆర్) 36వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సీపీఐ, కేఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు కేఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

నిర్లక్ష్యం మాటున పొంచి ఉన్న ప్రమాదం



రాజపేట నుంచి పారుపల్లికి వెళ్లే ప్రధాన దారిలో..

రాజపేట – న్యూస్‌టుడే

వేలాడే విద్యుత్తు తీగలు, ఇనుప చువ్వలు తేలిన స్తంభాలు, ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రికలు ఇవీ మండలంలోని ఆయా గ్రామాల్లో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారుల ముందస్తు ప్రణాళికలు లేక, నెలల తరబడి జాప్యం కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారి పక్కనే ప్రమాదకరంగా కర్రలతో వేలాడే తీగలకు సపోర్ట్‌గా ఉండటం ఆయా గ్రామాల శివారులో 'న్యూస్‌టుడే'కు కనిపిస్తోంది. విద్యుత్తు వ్యవస్థ పనితీరు మెరుగుపడాలని ప్రతి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు ఆందోళనలు చేపడుతున్నప్పటికీ విధానం మారటం లేదని పులువురు ఆరోపిస్తున్నారు. ఏదేని సంఘటన జరిగిన తర్వాత దిద్దుబాటు చర్యలు చేపట్టేకంటే ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.


రఘునాథపురం నుంచి సోమారం వెళ్లేదారిలో కర్రతో ఇలా..

దారుణం


సోమారం శివారులో ఇనుప చువ్వలు తేలి ఇలా..

పాల సొసైటీ భవన నిర్మాణంపై వివాదం

బొందుగుల (రాజపేట), న్యూస్‌టుడే : మండలంలోని బొందుగుల పాలసొసైటీ నూతన భవన నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వపరంగా నిధులు మంజూరయ్యాయి. సొసైటీ పాలకవర్గం పాత భవనం కూల్చివేసి దాని స్థానంలో తిరిగి నిర్మాణం పనులను చేపట్టారు. ఇక్కడ పాలసొసైటీ భవనం నిర్మించవద్దని, ఇది గ్రామానికి సంబంధించిన స్థలమని ఇతర అవసరాలకు వాడుకోవచ్చని ఆ నిర్మాణం పనులకు గ్రామస్థులు అడ్డుచెప్పారు. ఈ విషయమై స్థానికులు ఎంపీడీవో ఆర్.రామకృష్ణకు విన్నవించారు. సాధ్యాసాధ్యాలను తెలుసుకునే క్రమంలో పంచాయతీ కార్యదర్శి జమీల్ సర్పంచి మర్ల సిద్ధి ఎల్లయ్యతో అక్కడికి చేరుకున్నారు. ఈ స్థలంలో సొసైటీ నిర్మాణం చేపట్టొద్దని గ్రామస్థులు, ఇక్కడే అనుమతించాలని సొసైటీ వర్గీయులు వేరువేరుగా వినతి పత్రాలు అందించారు. విషయాన్ని అధికారులకు చేరవేస్తామని పంచాయతీ కార్యదర్శి వివరించారు.


ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

సంక్షిప్త వార్తలు

ఆత్మకూర్(ఎం): ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యాకమిటీ ఛైర్మన్ నాతి వెంకటేశ్వర్లు పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు ఎస్.భాస్కర్ ఉన్నారు.

● మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరాలయం వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు శివాజీ యువజన సంఘం ప్రారంభోత్సవానికి స్థానికులు హాజరుకావాలని సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోరె మల్లేషం, మజ్జిగ నరేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

రాజపేట: మండలంలోని సోమారంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆర్.రామకృష్ణ పర్యటించి నిర్మాణాలను మరింత వేగం పెంచాలని లబ్ధిదారులకు సూచించారు.

● రాజపేట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విహారయాత్రలో భాగంగా భద్రాచలం పరిసర ప్రాంతాల్లో విహరిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల వివరించారు.

ఆలేరు, న్యూస్‌టుడే

● న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, టంగుటూరు సర్పంచిగా పని చేస్తూ హత్యకు గురైన కట్టా నరిసింహారెడ్డి 26వ వర్ధంతి సభ శుక్రవారం రాత్రి టంగుటూరులో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది.

● లిటరసీ ఫర్ హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ప్రగతి విద్యాలయంలో డిజిటలైజేషన్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది.

● ఆలేరు సబ్‌ట్రెజరీ అధికారిగా శ్రవణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను మంచిర్యాల నుంచి బదిలీపై ఆలేరు ఎస్టీవోగా వచ్చారు.

డీఆర్‌వో ఆకస్మిక తనిఖీ

మోటకొండూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్‌వో) మహేందర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ భూ ప్రక్షాళన పనితీరును పరిశీలించారు. దస్త్రాలలో ఏమైనా తప్పులు చేస్తున్నారా అని ఆరా తీశారు. తహసీల్దార్ కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ యాదగిరి, రాము, అహ్మద్, యాదగిరి, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.


దస్త్రాలను పరిశీలిస్తున్న డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, తదితరులు

రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : అర్హులందరికీ మండల వ్యాప్తంగా రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి వెంటనే ఇవ్వాలని భాజపా జిల్లా కార్యదర్శి బొబ్బలి ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్‌లో జరిగిన భాజపా మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో బూత్ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. భాజపా మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గజరాజు కాశీనాథ్, ఉపేందర్ గుప్త, సాగర్, వెంకటయ్య, నరేష్, వై. శ్రీను, బి.నర్సింహ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఆలేరు, న్యూస్‌టుడే : పేదరికంలో మగ్గుతున్న పూసలి కులస్థుల ఆర్థిక ఎదుగులకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని పూసలి సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరులో జరిగిన ఆ సంఘం నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గంప వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పూసలి తల్లులకు బ్యాంకుల ద్వారా రూ.2 లక్షలకు తగ్గకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం శ్రీహరిని సంఘం పరంగా సన్మానించారు. తుపాకుల లక్ష్మయ్య, పిల్లి రాములు, జి.వీరన్న, బాలమ్మ, సత్యనారాయణ, పి.రాములు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీహరిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

'రామానుంజయ్య' లఘు చిత్రం చిత్రీకరణ

రాజపేట, న్యూస్‌టుడే : మండలంలోని కుర్రారంలో శనివారం ప్రజ్ఞ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 'రామానుంజయ్య సామాజిక విప్లవం' అనే లఘు చిత్రం చిత్రీకరణ మొదలైంది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు ప్రేమ్‌కుమార్ స్థానిక విలేకరులకు వెల్లడించారు. సుమారు 22 నిమిషాల నిడివిగల ఈ చిత్రం పూర్తిగా గ్రామీణ వాతావరణంలోనే కొనసాగుతుందన్నారు. సామాజిక చైతన్యానికి ఊపిరిపోసిన రామానుంజయ్య జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తోందని చెప్పారు. మోహనగుప్త నిర్మాణంలో దీపక్ పటేల్, ప్రేమ్‌సాగర్, సోఫీపటేల్‌లు నటిస్తున్నట్లు చెప్పారు. ఈచిత్రానికి శ్రీనివాస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నట్లు దర్శకుడు ప్రేమ్‌కుమార్ వివరించారు.


ఓ సన్నివేశం చిత్రీకరణలో నటులు

EENADU CLASSIFIEDS



Yousuf M/s Bharath Engineering & Electrical Works. All Type of AC-DC Motors, Re-Winding & Generators Maintence Spl: Diesel Ingine, Alternators, Washing Meshine, Generators Reparing. Nlg. Cont: 90324 85815.

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్రII 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

Merun Colour Scorpio 2006, CRD Modal Full Condition 3,50,000, Negotiable Contact: 98497 18499.



RMP **డాక్టర్లకు** శుభవార్త. మీరు వైద్యం చేసుకుంటూనే మీ పనికి అటంకం కలుగకుండా చట్టబద్ధంగా అదనపు ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. వివరాలకు ప్రాక్టీషనర్స్: మునీర్ & వెంకన్న, మిర్యాలగూడ. సెల్: 99897 46673.

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును. రోజుకు 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 89397 01408, 73580 90036.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org



బిల్డింగ్ మెటీరియల్స్: SEM స్టోన్ క్రషర్, రోబోసాండ్, 6MM to 65MM రెడీమిక్స్ కాంక్రీట్ M10 to m40 నాణ్యమైన క్వాలిటీ అందుబాటు ధరలలో రోడ్లు మరియు భవనాలకు లభించును. నార్కట్‌పల్లి & మిర్యాలగూడ. సెల్: 77299 99731,25,29.



అడ్మిషన్లు ప్రారంభం పరిమిత సీట్లు మాత్రమే యాదాద్రి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో ప్రభుత్వ గుర్తింపుచే వృత్తి విద్యాకోర్సులు 1. ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, 2. హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్. అర్హత: SSC, స్త్రీ/పు. 9 నెలల కోర్సులు. 99858 58864, 99894 99978.

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

Document Writer Course మా వద్ద భూమి దస్తావేజులు ఎలా తయారు చేయాలో నేర్పించబడును. మరియు దస్తావేజులు కంప్యూటర్‌పైన తయారు చేయబడును. Bharath Document Writers, Bhongir. 99127 84072. Learnand Earn unlimited Income.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.



FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com



MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



హైదరాబాద్‌లో HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. మరియు ప్లాన్స్, కన్‌స్ట్రక్షన్ కొరకు సంప్రదించండి. Ph: 9912538383

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

రామగిరిలో పద్మవంశీ టవర్స్ నందు అన్ని సదుపాయాలు కలిగిన ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 96424 49627.

HOUSE FOR SALE

HMDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ ఔటర్ రింగ్‌రోడ్ దగ్గర పెద్దఅంబర్‌పేట్ హైవే ఫేసింగ్ వెంచర్‌లలో 2BHK Indp. ఇండ్లు 80% లోన్. Ph: 8712555111

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

రవీంద్రనగర్ కాలనీ దగ్గరలో గణేష్ టెంపుల్ 97గజాలు 3షటర్స్ కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మబడును. Cont: 9701917646.

సూర్యాపేట వెంకటేశ్వర కాలనీ ఇల్లు 1700 sft, 363 చ॥గ॥ స్థలముతో North East కార్నర్ ఇల్లు అమ్మబడును. ధర: 85 లక్షలు. ✆ 90304 39030.

హయత్‌నగర్ పెద్దఅంబర్‌పేట్ వద్ద హైవేకి కేవలం 1/2 కి.మీ. దూరం, HMDA వెంచర్‌లో 167, 183, 220 గ॥లలో 2BHK Indp. హౌసెస్ అమ్మబడును. 80% లోన్. ✆ 9666685333.

Hyd కి అతిచేరువలో చౌటుప్పల్ దగ్గర 2 BHK Indp హౌస్ 14.85 L కే, 80% బ్యాంక్‌లోన్. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే. ✆ 9030709670.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

సూర్యాపేట నిర్మల హాస్పిటల్ వెనుక, నెహ్రూనగర్‌లో గల 360 చ॥గ॥ తూర్పు ఫేస్ ఇల్లు, JRR ప్రైమరి స్కూల్ ప్రక్కన గలది అమ్మబడును. సంప్ర॥ 85220 77311.

Nlg జూబ్లిహిల్స్ నందు ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. SBI బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 99662 01167, 97051 45979.

నల్లగొండ పట్టణంలో రామాలయం ఎదురుగా, బస్టాండ్ రోడ్ 245 చ॥గ॥ పాత ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రదించండి. సెల్: 96187 10417.

LAND FOR SALE

యాదాద్రి జిల్లా, రామన్నపేట మం॥ యన్నారం గ్రామం 6 1/2ఎ॥ తరి/కుష్కి, కక్కిరేని గ్రామశివారులోగల 1ఎ॥21గుం॥ కుష్కి మొత్తం 8ఎ॥1గుం॥ అమ్మబడును. ✆ 9948031399.

PLOT FOR SALE

120 Yards Plot For Sale In Kodad. Ph-9866331641

Ghatkesar Rs: 1,00,000/- Discount in HMDA Plots in Defence Welfare Housing Organisation at Bogaram we arange 75% Bank Loan. LP No: 24/LO/ Plg/ HMDA/ 2017. Free Membership in our Award Winning Resorts. Good Investment. ✆ 8555806120/ 9246373847/ 9949899066

డెవలప్‌మెంట్ ప్లాట్లు అమ్మకం పోచంపల్లిరోడ్ - ల్యాండ్ కన్వర్షన్ కంప్లీట్ స్వామి రామానందతీర్థ ఇనిస్టిట్యూట్ దగ్గర కాంపౌండ్ వాల్ B.T. రోడ్లు, వాటర్‌ట్యాంక్, స్ట్రీట్‌లైట్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పార్కు సౌకర్యాలతో... తక్షణ గృహ నిర్మాణ సౌకర్యం. ✆ 9505501401.

నల్గొండ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న DTCP లేఅవుట్ నేచర్ స్మార్ట్‌సిటీలో ఓపెన్‌ప్లాట్లు కలవు. 24hr వాటర్ సప్లై. అందమైన, విశాలమైన Parks, 60'& 40' feet roads, క్లబ్‌హౌజ్ & స్విమ్మింగ్‌పూల్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, 80% వరకు బ్యాంక్‌లోన్ కలదు. ✆ 9866352723/ 8121018142.

హైదరాబాద్ వనస్థలిపురం ఆదిబట్ల కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజల్ ఏరియాల్లో ప్లాట్లు, ఇండ్లు, "&" కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును. ✆ 9908624534

నల్గొండ టౌన్, Mlg రోడ్, Before హ్యాపీ హోమ్స్ దగ్గర, సౌత్ ఫేస్, మూడు వైపుల రోడ్, కమర్షియల్ 200 చ॥గ॥ గల ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర॥ 89859 26926.

వరంగల్‌హైవే @ భువనగిరిలో HMDA అప్రూవ్డ్ L.P No. 68/17. Resi. ప్లాట్లు గ॥కే॥ 6,999/-, 80% బ్యాంక్‌లోన్ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లైబ్రై॥ రిషెప్. ఫ్రీ. స్పా॥ రి॥ ✆ 9704919388

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

Hyd Road, పద్మనగర్, మహేంద్ర ఆయిల్‌మిల్ ఎదురుగా, 139 చ॥గ॥ నార్త్‌ఫేస్, మునుగోడు బైపాస్ రోడ్ నంది హిల్స్, ఈస్ట్‌ఫేస్ 250 చ॥గ॥ ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 90306 26612.

G.S.R డెవలపర్స్‌వారి DTCP అప్రూవ్డ్ లే అవుట్ పూర్తి డెవలప్‌మెంట్‌తో చిల్లకల్లు టోల్‌గేట్‌కు అతి దగ్గర్లో, NH- 9 HYD హైవేకు ఆనుకుని క్యాపిటల్‌కు అతి దగ్గర్లో ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆ 98666 62791, 85559 26465.

పాలకేంద్రము వెనకాల గల 180గజాలు ఈస్ట్, నార్త్‌వెస్ట్ ఫేస్ మెయిన్‌రోడ్‌కి అతిసమీపంలో గల ప్లాట్ అమ్మబడును. Cont: 9701917646.

అమరావతికి 4 KM దూరంలో మరియు నేషనల్ హైవేని ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. చ.అ. 500/- మాత్రమే. ORRకి దగ్గర్లో స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 76809 35678.

హయత్‌నగర్ రామోజీఫిల్మ్‌సిటి ORR కి దగ్గర కేవలం రూ: 4,500/- లకే చ॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp తో ఇండ్ల మధ్య ప్లాట్లు సంప్ర: 9849364477, 8897836666

జనచైతన్య హైదరాబాద్ వెంచర్స్ మరియు శ్రీమిత్ర, కోహెడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేటలో ఓపెన్ ప్లాట్స్ కొనబడును. Contact: 98491-23347

నూతన రాజధాని అమరావతిలో అతి తక్కువ ధరలలో CRDA అప్రూవ్డ్ మరియు ఇతర ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 91606 04648.

నల్లగొండ పట్టణంలో అద్దంకి బైపాస్ రోడ్ తెల్లగుండ దగ్గర 100చ॥ గ॥ల కమర్షియల్ 2Side రోడ్ ఉత్తరం ఫేస్ గల ప్లాట్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 97002 64229.

నల్గొండ Hyd రోడ్, ఆంధ్రబ్యాంక్ వెనుక, మిని కమర్షియల్ 30 అ॥ డబుల్ రోడ్ గల 1310 చ॥గ॥ & 400 చ॥ ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 98484 84172.

యాదగిరిగుట్ట సిటీ, పాత గుడి రోడ్డుకి 4th బిట్, 1400 గజాలు, E/F, Good Locationలో ఓపెన్‌ప్లాటు అమ్మబడును. ✆ 8555921092, 9848963303

YTDA Layout @ Raigiri
Yadhadri on Warangal Highway 4 Line Road facing venture
With full Developments
BANK LOAN / EASY EMI Facility available
8897731126



PLOTS FOR SALE

నల్లగొండ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న "నేచర్ స్మార్ట్ సిటీ"లో ఓపెన్ ప్లాట్లు కలవు. 24 గంటల వాటర్ సప్లయ్, అందమైన విశాలమైన పార్కులు, 60' & 40' ఫీట్ల రోడ్లు, బట్టర్‌ఫ్లై స్ట్రీట్ లైట్స్, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ & అండర్ గ్రౌండ్ డ్రైనేజి, 80% వరకు బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు.
9959937468

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

SHOP FOR SALE


మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న ఎంపోరియం & మెన్స్‌వేర్ ఫర్నీచర్‌తో సహా అమ్మబడును. షాపు నెం. 56, రఘురామ కాంప్లెక్స్, రామగిరి, నల్లగొండ. ✆ 99512 44819, 80999 91214.

LEASE / RENT

LEASE

సూర్యాపేట కె.కె.రోడ్ "రోడ్ ఫేస్" నందు గల విజేత లాడ్జ్ & రెస్టారెంట్ 3 స్టేర్స్ బిల్డింగ్ విడివిడిగా & మొత్తంగా గాని లీజుకు ఇవ్వబడును. Ground ఫ్లోర్ రెస్టారెంట్స్‌కు సుమారు 3500 SFT & 1St & 2nd Floors 36 గదులతో గల లాడ్జి లేటెస్ట్ మోడల్స్‌తో అన్ని వసతులు గలది. సుమారు 8000 SFT బిల్డింగ్ & విశాలమైన 4000 SFT పార్కింగ్ వసతి గలది. లీజుకు ఇవ్వబడును.

సంప్ర॥ 98490 75444 98481 95646



COMMERCIAL

సూర్యాపేట KKరోడ్, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ ఎదురు బజారులో 10 రూముల కమర్షియల్ బిల్డింగ్ (244 చ॥గ॥) హాస్పిటల్స్‌కు, బ్యాంకులకు, వాణిజ్య సంస్థలకు కిరాయికి ఇవ్వబడును. ✆ 93913 47449.



సూపర్ మార్కెట్ ర్యాకులు అమ్మబడును. కావలిసిన వారు సంప్రదించగలరు. Ph: 99892 16900.

బట్టల షాపుకు సంబంధించి న్యూమోడల్ క్యాష్‌కౌంటర్, గ్లాస్ మోడల్ ర్యాక్స్, స్టాండ్స్ తక్కువ రేటుకే అమ్మబడును. కావల్సిన వారు సంప్ర॥ 8500702015, 89198 48394, నల్లగొండ.



Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/- PM. ✆ 8919641609

Wanted Senior Marketing Persons Part Time/ Full time for a Reputed 20 Yrs Old Real Estate Company for Venture @ Raigiri, Yadhadri & 4 Line Road Facing YTDA Layout High Commissions Paid for More Details Ph: 8897731126.

Leading Builder Requires Project Manager/ Sr. Civil Engineer Min 5yrs Experience Good Computer Skills Must for Walk-in- Interview Call: 9100461618/ 8885583001

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

Volvo Bus Attenders/ TV Operators Urg. Wanted Age Upto 50 Yrs Salary Accommodation PF+ESI Cont: 8886914482, 8919192974

Wanted High School Telugu Faculty, High School Tutor, Wardens & Computer Oper. in E.M. Cont: 92472 35502, 73968 96838.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం + భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

మిర్యాలగూడలో ఈదులగూడెం HP పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు ఆసక్తి గల యువతీ/యువకులు కావలెను. పరిసర ప్రాంతాల వారు సంప్ర: 98665 51309, 92938 00999.

ఇఫ్‌కో –టోకియో ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, వయస్సు: 27 సం॥. సెల్: 98481 82135.

గుడ్ న్యూస్... LIC ఏజెంట్స్, RMP డాక్టర్స్, ఇతర బిజినెస్‌మెన్‌లకు మంచి అవకాశం. నెలకు మీ స్వంత పనులతో పాటు మా సంస్థ పనిచేస్తూ.. అధిక మొత్తంలో సంపాదించుకునే అవకాశం. Cont: 9603244879, 8886652678

వర్కర్స్ కావలెను. M/F (ఆడ/మగవారు) శ్రీరాజరాజేశ్వరి ఆటోమొబైల్స్ సూర్యాపేట నందు పనిచేయుటకు కావలెను. అనుభవం గలవారికి మంచి జీతం ఇవ్వబడును. ✆ 98484 32971.

ప్రముఖ ట్రాక్టర్ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & మెకానిక్స్ స్పేర్స్ & ఫైనాన్స్ నందు 2సం॥ అనుభవం కావలెను. 76609 09894, 95429 62233.

శ్రీరియుబోటిక్ ఫ్యాషన్ వరల్డ్ భువనగిరి నందు పనిచేయుటకు అనుభవం గల టైలర్స్, మగ్గం వర్క్ చేయుటకు కావలెను. పార్ట్/ఫుల్‌టైం 88861 99988, 62814 23224.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

Tatasky DTH హైదరాబాద్‌లో పని చేయుటకు టెక్నిషియన్స్ (20) కావలెను. సం॥ప్ర॥ 98481 05505.

ఇంటర్ నెట్‌లో పనిచేయుడానికి ఆన్‌లైన్ అప్లికేషన్స్ చేయగల కంప్యూటర్ ఆపరేటర్ కావాలి. నల్గొండ 98662 98024, సాలరీ:6000/-

Wanted a mathematics Teacher in High School Section (E/M) VI to X in Nalgonda Town. Contact 96032 10555, 98483 99027.

"Pioneers" **ఫైనాన్షియల్** సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంఛార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

కంప్యూటర్ ఆపరేటర్ కం॥ వర్కర్స్ M/F Automobile షోరూంలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వార్కి మంచి జీతం ఇవ్వబడును. రాజరాజేశ్వరి ఆటోమొబైల్స్, కెకె రోడ్, సూర్యాపేట. ✆ 98484 32971.

ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు కుక్‌లు, ఆయాలు, స్వీపర్లు, డ్రైవర్లు కావలెను. జీతం + భోజన వసతి సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ సూర్యాపేట. ✆ 98853 59517.

మిర్యాలగూడ, సూర్యాపేటలోని వివిధ బ్యాంకులలో పననిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. సంప్ర॥ 99083 78373.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల సైట్ ఇంఛార్జెస్, సైట్ మేనేజర్స్ కావలెను. రెజ్యూమ్ పంపాల్సిన మెయిల్ ఐడి. csree8@gmail.com. ✆ 86397 36209.

నల్గొండలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు DTP (తెలుగు & ఇంగ్లీష్) ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, ఇన్‌చార్జిలు, వంట మనిషి, ఆయమ్మలు అర్జంటుగా కావలెను. ✆ Ph: 90006 54713.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

SECURITY GUARDS

భువనగిరి, చిట్యాల, హైదరాబాద్ పరిసర ప్రాంతాలల్లో సెక్యూరిటి గార్డ్స్, సె॥సూపర్‌వైజర్స్ ASO లుగా Ex సర్వీస్‌మెన్స్ కావలెను జీతం + రూం ఫ్రీ + భో+వ॥ కలదు. 9949946169/ 9000484333



శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, బైద్యనాథ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భో+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

వరంగల్‌లో జనవరి 21న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

పద్మశాలి కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక: హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.. వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net.

వడివడిగా మూసీవారధి పనులు

☛ నెరవరనున్న ప్రజల చిరకాల స్వప్నం

☛ వేగంగా సాగుతున్న గురజాల - మానాయికుంట వంతెన నిర్మాణం



గురజాల శివారు నుంచి మానాయికుంటకి ప్రారంభమైన వంతెన నిర్మాణం పనులు

శాలిగౌరారం, న్యూస్‌టుడే:

ఎన్నో దశాబ్దాలుగా నల్గొండ, సూర్యాపేట, భువనగిరి జిల్లాల్లోని ప్రజలు పడుతున్న కష్టాలు మూసీఏటిలో చేపట్టిన వంతెన నిర్మాణంతో తొలగనున్నాయి. ప్రజల చిరకాల స్వప్నం సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో 'ఈనాడు' చేపట్టిన ప్రజాహిత ఉద్యమాలకు తోడు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కృషి తోడైంది. జిల్లాలోని శాలిగౌరారం మండలం గురజాల - భువనగిరి యాదాద్రి జిల్లాలోని అడ్డగూడూరు మండలం మానాయికుంట నడుమ మూసీ వంతెన నిర్మాణానికి తెరాస ప్రభుత్వం రూ.18 కోట్లు మంజూరు చేసింది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 19న వంతెన నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేల్ ప్రారంభించారు. ఈ వంతెన నిర్మాణంతో సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి జిల్లాలతో పాటు జనగాం, వరంగల్, ఖమ్మం జిల్లాల మధ్య రెండువైపులా దూరభారం తగ్గి అవస్థలు తొలగనున్నాయి.

తగ్గనున్న దూరం

'ఈనాడు' చేసిన ప్రజాఉద్యమాలు ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ప్రత్యేక కృషి ఫలితంగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై పనులు వేగంగా సాగుతుండడంతో ప్రజలకు దూర భారం తగ్గనుంది. సరిహద్దు జిల్లాలైన జనగాం, వరంగల్, ఖమ్మంతో పాటు సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలకు మార్గం సుగమమై సంబంధాలు మెరుగుపడనున్నాయి. శాలిగౌరారం, నకిరేకల్, నల్గొండ, నార్కట్‌పల్లి మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలకు మూసీ అవతల మోత్కూర్, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, అడ్డగూడూర్, నాగారం మండలాల్లోని వివిధ గ్రామాలకు మార్గం దగ్గరైంది. శాలిగౌరారం మండల కేంద్రం నుంచి తిరుమలగిరికి వెళ్లాలంటే నకిరేకల్ నుంచి సూర్యాపేట మీదుగా ప్రయాణించాలి. దీంతో స్థానికులు సుమారు 80 కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించడమే కాక సమయం, డబ్బులు వృథా అయ్యేవి. వంతెన పూర్తయితే 48 కిలోమీటర్ల దూరమర్గం తగ్గనుంది. శాలిగౌరారం నుంచి మూసీ వంతెన మీదుగా ప్రయాణిస్తే సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి కేవలం 25 కిలోమీటర్ల దూరం మాత్రమే. గతంతో వంతెన లేని కారణంగా అడ్డగూడూరు మండలం మానాయికుంటలో రైతులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడినా, పాముకాటుకు గురైనా మూసీ ఏరు కారణంగా దగ్గరలో ఉన్న నకిరేకల్‌కు తీసుకెళ్లలేక తిరుమలగిరి మీదుగా సూర్యాపేటకు తీసుకువెళ్లే సరికి మృతిచెందేవారు. అలాంటి దుస్థితికి కొద్దిరోజుల్లో తెరపడనుంది.

వంతెన పనులను వేగంగా చేయిస్తున్నాం

ఎన్.బాలస్వామి, ఆర్అండ్‌బీ ఎస్ఈ, నల్గొండ

గురజాల - మానాయికుంట వంతెన నిర్మాణం పనులు గత నెలరోజులుగా వేగం పుంజుకున్నాయి. ఈ ఏడాది మూసీఏరు రెండు, మూడు నెలల పాటు నిరవధికగా ప్రవహించడంతో పనులు కొంత మందగించాయి. ప్రస్తుతం నీటి ప్రవాహ ఉద్ధృతి తగ్గడంతో ప్రవాహాన్ని పాయలుగా మార్చి పనులు మరమ్మరం చేశాం. నిర్ణీత గడువులోగా పనుల పూర్తికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

వంతెన పనులను ముమ్మరం చేశాం

గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే



నియోజకవర్గంలో ప్రధాన సమస్యైనా దీనిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరాం. వెంటనే సీఎం స్పందించి జీవో నంబరు 131తో ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరు చేయడం జరిగింది. సుమారుగా వంతెన నిర్మాణం పనులు ఆరునెలలో పూర్తయ్యేందుకు అధికారులు పనులు ముమ్మరం చేశారు. దీంతో తుంగతుర్తి నియోజకవర్గంలో శాలిగౌరారం మండలానికి వెళ్లేందుకు, తుంగతుర్తి నుంచి శాలిగౌరారం వచ్చేందుకు సుమారు 60 కిలోమీటర్లు అదనపు ప్రయాణం చేయాల్సి వచ్చేది. వంతెనతో అదనపు ప్రయాణం, దూర భారం తగ్గింది.

'ఈనాడు' కృషి ఫలించింది

చాడ హతీష్‌రెడ్డి, శాలిగౌరారం



మూసీఏటిపై వంతెన లేక ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను 'ఈనాడు' అక్షరరూపంలో ప్రచురించిన వరుస కథనాలు, ప్రజాహిత ఉద్యమాలతో పాలకులు, అధికారులు సమస్య తీవ్రతను గుర్తించారు. దీర్ఘకాలికంగా ఉన్న ప్రధాన సమస్యను పరిష్కరించాలని నిర్ణయించి నిధులు మంజూరు చేశారు. వంతెన సాధించేందుకు 'ఈనాడు' నిర్వహించిన పాత్ర వెలకట్టలేనిది.

యాప్ ఉంటే పక్క.. వివరాలిక పక్కా

(మొదటి పేజీ తరువాయి) పనిచేసే ఉద్యోగుల వివరాలు అందులో చేర్చుతారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు వాటిలో బోధిస్తున్న ఉపాధ్యాయులు, విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు కూడా అందులో ఉంటాయి. ప్రభుత్వ ఆస్తుల వివరాలు ఛాయాచిత్రాలతో సహా అనుసంధానం చేస్తారు. అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెటింగ్ సౌకర్యం, మీసేవ, విద్యుత్తు నియంత్రికలు, బస్టాండ్, పీహెచ్‌సీలు, రైస్‌మిల్లులు, పెట్రోల్ బంకుల వివరాలు కూడా నమోదు చేస్తారు. రహదారుల వివరాలు, వంతెన, కల్వర్టుల సంఖ్యలు వాటి ప్రస్తుత స్థితిని వివరించేలా ఛాయాచిత్రాలను నిక్షిప్తం చేస్తారు. భువన్ యాప్‌లో గ్రామం పేరు నమోదు చేస్తే ఈ పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం సమాచారాన్ని ఆ జిల్లా డీకేఐసీ కేంద్రాలకు అనుసంధానం చేస్తారు. ముఖ్యమైన విభాగాలకు చెందిన సమాచారాన్ని కేంద్రాల్లోని సైంటిఫిక్ అధికారులు వాటిని మ్యాప్‌ల రూపంలోకి తీసుకువస్తారు. మొత్తం సమాచారాన్ని చదవడం కన్నా.. ఒక మ్యాప్ చూస్తే పూర్తి అవగాహన వచ్చేలా వాటి రూపకల్పన చేయనున్నారు.

సీపీవోల ఆధ్వర్యంలో..ఈ ప్రాజెక్టు మొత్తం జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఆధ్వర్యంలో నడుస్తుంది. టీఎస్‌డీపీఎస్ కోఆర్డినేటింగ్ అధికారి సమన్వయంతో మండలాలకు చెందిన ఏఎస్‌వోలు నమోదు కార్యక్రమాన్ని చేపడతారు. ఉన్నతాధికారులకు రాజధానిలో అవగాహన కార్యక్రమం ముగిసిన వెంటనే జిల్లాల్లో ఆ జిల్లాకు చెందిన ఏఎస్‌వోలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తారు. యాప్ ద్వారా సేకరించే అంశాల క్రోడీకరణ ఏలా జరగాలో వివరిస్తారు. క్షేత్రస్థాయిలో పనిచేయటానికి మండలానికి ఇద్దరు చొప్పున ఒప్పంద పద్ధతిన సిబ్బందిని నియమించుకోనున్నారు. విభాజ్య నల్గొండలో 31, యాదాద్రిలో 16, సూర్యాపేటలో 23 మండలాలున్నాయి. వీటన్నింటిలో ఇప్పటికే ఏఎస్‌వోలు పనిచేస్తున్నారు. మూడు నెలల పాటు క్షేత్రస్థాయిలో తిరిగి వివరాలు సేకరించేందుకు 140 మంది సిబ్బందిని నియమించుకోనున్నారు. ఇంటర్ పూర్తి చేసి ఆండ్రాయిడ్ ఆధారిత చరవాణి ఆపరేటింగ్ తెలిసిన అభ్యర్థులు అర్హులు. వీరికి ఏఎస్‌వోలు యాప్ పనితీరు, నమోదు విధానాన్ని తెలియజేసి.. వివరాలు నమోదు చేయిస్తారు. కార్యక్రమం మొత్తం మూడు నెలల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 20 నుంచి జిల్లాలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఎన్నో లాభాలు: సుబ్బారావు, సీపీవో, సూర్యాపేట

ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తయితే ఎన్నో లాభాలుంటాయి. జిల్లా భౌగోళిక పరిస్థితులు, అక్కడి విభిన్న అంశాలు, వ్యాధుల వివరాలు, వైద్య సాయం అందించే పీహెచ్‌సీలు ఇలా అన్ని విభాగాలకు చెందిన సమస్త సమాచారం యాప్‌లో అందుబాటులో ఉంటుంది. ఉదాహరణకు ఒక ప్రాంతంలో ఎక్కువగా ఒకే రకమైన వ్యాధి తరచుగా ప్రబలుతుంటుంది. అందుకు కారణం ఏంటి?, గతంలో ఎన్నిసార్లు ఇలా జరిగింది?, అప్పుడు ఏలా నియంత్రించారు? తదితర వివరాలన్నీ అందుబాటులో ఉంటాయి. అదే ప్రాంతంలో అదే వ్యాధి వస్తే.. వెంటనే చర్యలు తీసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

కెప్టెన్ మళ్లీ ఉత్తమే

(మొదటి పేజీ తరువాయి) పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని ఏడు స్థానాలకు త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి వారి గెలుపు బాధ్యతలను తానే తీసుకోనున్నట్లు వెల్లడించడంతో టీపీసీసీ కూడా దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. రెండేళ్ల నుంచి రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందనే ఆశతోనే ఉన్న కోమటిరెడ్డి సోదరులకు ఈ నిర్ణయం కొంత అసంతృప్తి కలిగించేదే. రాష్ట్ర కాంగ్రెస్ ఉద్ధండులంతా ఉమ్మడి జిల్లాలోనే ఉన్నందున ఇప్పటికే పార్టీ పలు గ్రూపులుగా చీలింది. కొన్నాళ్ల నుంచి నల్గొండ శాసనసభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండతో పాటూ మిర్యాలగూడ, దేవరకొండల్లో పర్యటిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నారు. మరో పక్క తనకి ఎంపీగా కంటే మునుగోడు నుంచి ఎమ్మెల్యేగానే పోటీ చేస్తానని రాజగోపాల్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. వీరి ప్రకటనలకు ఇప్పటివరకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యక్షంగా స్పందించలేదు. మరికొన్ని నెలల్లో పంచాయతీ, సార్వత్రిక ఎన్నికలు రానున్న దృష్ట్యా అధికార తెరాసను ఢీ కొట్టాలంటే టీపీసీసీ అధ్యక్షుడు ఈ గ్రూపులన్నింటినీ ఏకం చేయాలని కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

చెప్పులరిగినా అప్పులివ్వరు..

'మిత్తి'మీరిన కనికరించరు

(మొదటి పేజీ తరువాయి) పరిస్థితి. ఈ ఏడాది (2017-18)కు నల్గొండ జిల్లాలో ఖరీఫ్‌లో రూ.1544 కోట్లకు రూ.1361 కోట్లు అన్నదాతలకు రుణాలుగా మంజూరు చేశామని రబీలో రూ. 868 కోట్లకు డిసెంబరు చివరికి రూ.451 కోట్లను ఇచ్చామని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్‌లో రూ.729.5 కోట్లకు రూ.627.38 కోట్లు రబీలో రూ.410 కోట్లకు ఇప్పటివరకు రూ.115 కోట్లు మాత్రమే రైతులకు రుణాలు మంజూరు చేశారు. యాదాద్రి జిల్లాలోనూ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ఖరీఫ్ రుణలక్ష్యం రూ.552 కోట్లకు రూ.496 కోట్లు, రబీలో రూ.367 కోట్లకు నవంబరు ఆఖరుకు కేవలం రూ.96 కోట్లు మాత్రమే ఇచ్చారని బ్యాంకు వర్గాలు 'ఈనాడు'కు వెల్లడించాయి. డిసెంబరులో చాలామంది రైతులకు రుణాలను మంజూరు చేశామని ఆ సమాచారాన్నీ జత చేస్తే దాదాపు 50 శాతం రుణాలిచ్చామని యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు తెలిపారు.



మునుగోడు మండలంలో ముమ్మరంగా సాగుతున్న వరి నాట్లు

మళ్లీ షావుకార్లే దిక్కు ..సహజంగా ఖరీఫ్ సీజన్ జూన్‌లో మొదలై సెప్టెంబరుతో ముగుస్తుంది. రైతులు ఎక్కువగా వానాకాలంలోనే రుణాలను తీసుకునేందుకు మొగ్గుచూపుతారు. జూన్‌తో మొదలై ఆగస్టు వరకు బ్యాంకులూ రుణాలను మంజూరు చేస్తాయి. యాసంగి సీజన్ అక్టోబరుతో మొదలై ఫిబ్రవరి నెలాఖరుకు ముగుస్తుంది. ఎక్కువగా రైతులు వరి నాట్లు ముమ్మరంగా వేసే డిసెంబరు నెలాఖరు నుంచి జనవరి చివరి వరకు రుణాలు తీసుకుంటారు. ఈ సమయంలోనే బ్యాంకర్లు రైతులకు రుణాలివ్వడానికి సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. యాసంగి పంట పెట్టుబడికి అన్నదాతలు మళ్లీ షావుకార్లను ఆశ్రయిస్తున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని పంటలు సరిగా పండకపోవడంతో అప్పుల బాధతో అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇటీవల డిసెంబరు 31నాటికి ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన గడువు ముగియడంతో చాలామంది అన్నదాతలు పంటల బీమా చేయించుకోలేదు. ప్రీమియం డబ్బులు రైతులకు పంట రుణాలను ఇచ్చేటపుడే కోత పెట్టి మిగితాది రుణంగా మంజూరు చేస్తారు. ఈ ఏడాదీ ఎక్కువ మంది రైతులకు పంట రుణాలను మంజూరు చేయకపోవడంతో వారు బీమా ప్రీమియం కట్టలేదు. భవిష్యత్తులో ఏదైనా ప్రకృతి విపత్తు ఏర్పడితే అన్నదాత తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి. నల్గొండ జిల్లాలో వ్యవసాయ శాఖ మొద్దునిద్రలోనే ఉంది. కనీసం క్షేత్రస్థాయిలో రైతులకు ఇవ్వాల్సిన కనీస సమాచారాన్ని ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నాలుగో విడత రుణమాఫీ డబ్బులు అక్కడక్కడా రైతులకు ఇంకా అందకపోయినా వారి వివరాల సేకరణలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. పంట రుణాలను ఎంత మంది రైతులకు ఇచ్చామనే వివరాలు కూడా వ్యవసాయ శాఖ వద్ద అందుబాటులో లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి.. సాధ్యమైనంత తొందరగా రుణాలను మంజూరు చేసేలా బ్యాంకులను ఆదేశించాలని రైతులు కోరుతున్నారు.

ఇబ్బంది పెట్టొద్దని ఆదేశించాం

రుణాల కోసం బ్యాంకులకు వచ్చే అన్నదాతలను తిప్పించుకోకుండా అన్ని పత్రాలను చూసి నిబంధనల ప్రకారమే వారికి రుణాలను ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించాం. ఇప్పుడిప్పుడే రుణ మంజూరులో వేగం పుంజుకుంటోంది. వానాకాలంతో పోలిస్తే రబీలో రుణాలను తీసుకునే రైతుల సంఖ్య తక్కువగా ఉంటుంది. బ్యాంకుల్లో డబ్బులకు ఎలాంటి ఇబ్బంది లేదు.

– డి. సూర్యం, లీడ్ బ్యాంకు మేనేజర్ (ఎల్‌డీఎం), నల్గొండ జిల్లా .

✝ దేవుని సందేశము

యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడుచు "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని తన్ను సిలువ వేసిన వారి కొరకు ప్రార్థించాడు. అట్లు మనము కూడా మన శత్రువులను ప్రేమించి వారి కొరకు ప్రార్థించవలెనని ఆయన చెప్పియున్నాడు. కనుక ఇట్టి ప్రేమగల మనస్సు భూప్రజలు మరియు మనమును పొందుకొనునట్లు అందరు ఆయనను ప్రార్థించమనవి. (బైబిలు: లూకా 23:34, మత్తయి 5:44, యోహాను 13:34, ఫిలిప్పీ: 2:5, మత్తయి 6:6)

హెచ్చరిక ప్రకటన

నా క్లయింట్లు నల్గొండ (యాదాద్రి) జిల్లా, నారాయణ్‌పూర్ మండలం, కోతులాపురం గ్రామం వద్ద సర్వే నెం. 34/A1లో ఎక. 1.38 గుంటలు మరియు సర్వే నెం. 34/AA1లో ఎక. 5.32 గుంటలు, మొత్తం ఎక. 7.30 గుంటల విస్తీర్ణంగల వ్యవసాయ భూములు (సరిహద్దులు: ఉత్తరం: కోతులాపురం వాగు; దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్; తూర్పు: దేవుల నాగయ్య మరియు చంద్రయ్య భూమి మరియు పడమర: పొట్టా ఎల్లయ్య భూమి) యావత్తును కొనుగోలు చేయటానికి నీలగిరి వెంకటేశ్వర్ రావు S/o N. సత్యనారాయణ రావు, వయసు దాదాపు: 43 సంవత్సరములు, వృత్తి: వ్యాపారం, R/o ఫ్లాట్ నెం. 201, శ్రీ గణేష్ రెసిడెన్సీ, అంబా గార్డెన్స్, మెహిదీపట్నం, హైదరాబాద్ వారితో ఒక అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు సదరు ఒప్పందం ననుసరించి నా క్లయింట్లు ఇప్పటికే బయానా అమ్మకం ప్రతిఫలం నిమిత్తం గణనీయమైన మొత్తాన్ని చెల్లించారు, సేల్ డీడ్ నిర్వహణ అపరిష్కృతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో, సాధారణ ప్రజానీకానికి, ఆర్థిక సంస్థలకు, కార్పోరేషన్లకు వగైరాలకు ఇందుమూలముగా తెలియజేయునది మరియు హెచ్చరిక చేయునది ఏమనగా మద్దతు డాక్యుమెంట్లతోపాటు దిగువ సంతకందారుకు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజుల్లోగా నా క్లయింట్లకు అనుకూలముగా సదరు వ్యవహారానికి సంబంధించి వారికి ఏవేని ఆక్షేపణలు ఉన్నచో వాటిని పంపవలెను లేనిచో నా క్లయింట్లు సదరు అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకొంటారు మరియు ఆ తర్వాత ఎట్టి ఆక్షేపణ నా క్లయింట్లను బద్ధం చేయజాలదు.

సం/- **కె. ధన్‌పాల్ రెడ్డి,** అడ్వొకేట్,
ఫ్లాట్ నెం.101, గంగ టవర్స్, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
ఆస్మాన్‌ఘడ్, మలక్‌పేట, హైదరాబాద్-36.
మొబైల్: 9848712532



పేద విద్యార్థులకు సంస్థ తరఫున సాయం అందజేస్తున్న అధికారులు

ఆపన్న హస్తం

- ఏహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం
- సొంత గ్రామంలో డిజిటల్ అక్షరాస్యత శిక్షణలు
- సామాజిక సేవకు 'బెస్ట్ మెంటార్ అవార్డు'

దొండపాడు (మేళ్లచెరువు), న్యూస్‌టుడే:

వారు పుట్టి పెరిగింది సాధారణ కుటుంబంలోనే. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పొందారు. అంతేకాదు.. కొన్నేళ్లు గడిచేసరికి ఓ చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీకే యాజమానులయ్యారు. కాలిఫోర్నియాలో హెడ్ ఆఫీసును నెలకొల్పారు. హైదరాబాద్‌లో మరో రెండు బ్రాంచిలను ఏర్పాటు చేశారు. కొత్తగా వెబ్ ఛానల్‌నే ప్రారంభించారు. తమ స్వగ్రామంలో డిజిటల్ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సంకల్పించి విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిటా (తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోషియేషన్) అందిస్తున్న బెస్ట్ మెంటార్ అవార్డునూ ఒకరు అందుకున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే తమ స్వగ్రామం.. చుట్టుపక్కల ఉన్న పేద పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు. దివ్యాంగులైన వారిని చేరదీస్తున్నారు. వారి చదువులు, పుస్తకాలకు ఐదేళ్లుగా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. పలువురి నుంచి మన్ననలు అందుకుంటున్నారు.

దాతృత్వం


తమ ఆర్థిక సాయంతో చదువుకుంటున్న పేద విద్యార్థులతో అప్పిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు

సాఫ్‌వేర్ కంపెనీ నెలకొల్పి..

చింతలపాలెం మండలం దొండపాడుకు చెందిన అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అప్పిరెడ్డి, రెండో కుమారుడు వెంకటప్పారెడ్డి. వీరిలో అప్పిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా తొలుత దక్షిణాఫ్రికా, లండన్, యూఎస్‌లో పనిచేశారు. తర్వాత సొంతంగానే సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించారు. అతని సోదరుని సహకారంతో కాలిఫోర్నియాతో పాటు హైదరాబాద్‌లలో మూడు బ్రాంచిలను నెలకొల్పారు. దాదాపు వందమందికి ఉద్యోగావకాశాలు కల్పించారు.

ఆర్థిక సాయంతో..

తమ గ్రామమే కాకుండా గ్రామం చుట్టూ ఉన్న పేద పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు, దివ్యాంగులైన పిల్లల చదువులకు ఏటా కొంతమందికైనా సాయం చేయాలని ఆశయంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే 2012లోనే వాళ్ల అమ్మమ్మ, తాతయ్యలు ఏహెచ్ఆర్ (ఆదెమ్మ, హుస్సేన్‌రెడ్డి) పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. దానికి అప్పిరెడ్డి ఛైర్మన్‌గా, ఆయన తండ్రి వెంకటేశ్వరరెడ్డి కార్యనిర్వహణ కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి నుంచి పేద విద్యార్థులను చేరదీశారు. వారు ఎక్కడ చదువుకుంటుంటే అక్కడే చదివే విధంగా వారి చదువులకు ఆర్థిక సాయం చేయటం ప్రారంభించారు. ప్రస్తుత సంవత్సరం వరకు 85 మంది పేద పిల్లలను ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ సాయం పొందిన వారిలో ఈ సంవత్సరం వరకు రెండు బ్యాచ్‌ల పిల్లలు పదో తరగతిని పూర్తి చేసి డిప్లొమా, ఇంటర్ చదువులకు వెళ్లారు.


బెస్ట్ మెంటార్ అవార్డు అందుకుంటున్న అప్పిరెడ్డి (పాతచిత్రం)

సామాజికసేవలో..

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోషియేషన్ (టిటా) అన్ని గ్రామాల్లో డిజిటల్ అక్షరాస్యత కోసం ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మందికి ఈ శిక్షణల ద్వారా అవగాహన కల్పించాలని సంకల్పించింది. అయితే.. యూఎస్‌లో ఉన్న అప్పిరెడ్డి తన స్వగ్రామంలో ఈ శిక్షణ ఇవ్వాలని సూచించారు. దీంతో తన ఏహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా దాదాపు 200 మందికి డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ నెలలోనే వారికి అర్హత పత్రాలను అందజేయనున్నారు.

వెబ్ ఛానల్ స్థాపన..

అప్పిరెడ్డికి ఉన్న అనుభవంతో మైక్ టీవీ అనే వెబ్ ఛానల్‌ను ప్రారంభించారు. ఇందులో పాతిక మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ ఛానల్ ద్వారా తెలంగాణ ప్రాముఖ్యాన్ని ప్రచారం చేశారు. ఇది రూపొందించిన బతుకమ్మ పాట ఉత్తమ బహుమతిని అందుకుంది. పలువురు ప్రముఖుల పరిచయాలు, ఇతరత్రా తెలంగాణ సంప్రదాయాలను వెలుగులోకి తెస్తూ ఛానల్ గుర్తింపు పొందింది.

తృప్తినివ్వాలి కదా..:

అన్నపరెడ్డి అప్పిరెడ్డి, ఏహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్

చేస్తున్న పని ఏదైనా కాస్త తృప్తినివ్వాలి కదా. మనద్వారా ఏదో ఒకరూపంలో నలుగురి జీవితాలు బాగుపడాలి. అదే మా కంపెనీ, మా సంస్థ ప్రధాన సంకల్పం. మా మైక్రో ఇన్ఫో గ్లోబల్ కంపెనీకి కాలిఫోర్నియా, హైదరాబాద్‌లో బ్రాంచిలున్నాయి. మైక్ టీవీ ద్వారా మన సంప్రదాయాలను గుర్తింపులోకి తెస్తున్నాం. మా సంస్థ ద్వారా పేద పిల్లల చదువులకు అంతరాయం లేకుండా చేయాలనుకున్నాం. ఇప్పటివరకు కొంతమేర సాధించాం. మా గ్రామంలో డిజిటల్ అక్షరాస్యతపై టిటా సహకారంతో శిక్షణనిచ్చాం. సామాజిక సేవ, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాం. యూఎస్‌లో ఉండి కూడా ఫాలోఅప్ చేశా. ఈ సేవకు గాను నాకు బెస్ట్ మెంటారు అవార్డు ఇచ్చారు.

చేతనైనంత చేద్దామనుకున్నాం..:

అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి

మా పిల్లలు ఉన్నత చదువులు చదివి స్థిరపడ్డారు. ఈ సమయంలో పేద పిల్లలకు చేతనైనంత సాయం చేద్దామనుకున్నాం. సంస్థ స్థాపించాం. అనుకున్నట్టే మూడు నుంచి పదో తరగతి వరకు సాయం అందిస్తున్నాం. ఈ సంవత్సరం కూడా 85 మందిని చదివిస్తున్నాం. దొండపాడు, మేళ్లచెరువు, కోదాడ, హుజూర్‌నగర్‌లో ఇలా ఎక్కడ చదువుతుంటే అక్కడే రుసుములు చెల్లిస్తున్నాం. వారి చదువులు, దుస్తులు, పుస్తకాలను ఏటా దాదాపు రూ.5 లక్షల వరకు వెచ్చిస్తున్నాం. ఒక విద్యార్థిని వైద్య విద్యకు ఆర్థిక సాయం చేశాం. సామాజిక సేవలో భాగంగా సంస్థ తరఫున విద్య, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నాం.


కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు (పాతచిత్రం)

క్రీడల వేదిక

- క్రీడాకారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఎస్‌జీఎఫ్
- ఉన్నత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు
- అందిపుచ్చుకుంటున్న నల్గొండ జిల్లా విద్యార్థులు


ఖోఖో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు (పాతచిత్రం)

నల్గొండ క్రీడావిభాగం, న్యూస్‌టుడే:

పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) విద్యార్థులకు ప్రతిభా వేదికగా మారింది. ఎస్‌జీఎఫ్ ద్వారా రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచే క్రీడాకారులకు ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయి. ఈ క్రీడా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఉన్నత విద్యతోపాటు, ఉద్యోగాల్లో చేరే సమయంలో 2శాతం క్రీడా కోటా వర్తిస్తోంది. 2012 డీఎస్సీ అంతకంటే ముందు నిర్వహించిన డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉన్నత పాఠశాలల్లో ఉద్యోగాలు సాధించారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు అండర్-14, అండర్-17, జూనియర్ కళాశాల స్థాయిలో అండర్-19 విభాగాల్లో పలు క్రీడాంశాల్లో పోటీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులు ఇష్టమైన క్రీడాంశం వైపు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ఈ మూడేళ్లలో పలువురు ఎదిగారు.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ఎస్‌జీఎఫ్ క్రీడలకు గతంలో ప్రాధాన్యం ఉండేది కాదు. జిల్లాస్థాయి ఎంపిక సమయంలో పాఠశాల నుంచి ముగ్గురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలను తీసుకుని ఎంపికలకు వచ్చేవారు. అందులో నిత్యం సాధన చేసే క్రీడాకారులకు అవకాశం దక్కేది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేకంగా ఒక్కో క్రీడాంశంపై నిష్ణాతులైన శిక్షకులతో క్రీడాకారులకు నిత్యం ఉదయం, సాయంత్రం తర్ఫీదు ఇస్తున్నారు. దీంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిస్తున్నారు. పాఠశాలల్లో క్రీడల్లో రాణించే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఒకచోట అథ్లెటిక్స్, మరో పాఠశాలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్ బాల్ ఇలా ఆయా క్రీడాకారుల ఆసక్తి మేరకు శిక్షణ అందజేస్తున్నారు.

ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పోటీలు

నల్గొండ జిల్లాలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 2017-18 విద్యా సంవత్సరంలో ఎనిమిది రాష్ట్రస్థాయి, రెండు జాతీయస్థాయి టోర్నమెంట్లు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో అండర్-17 సాఫ్ట్‌బాల్, అండర్-17 బాల్ బ్యాడ్మింటన్, అండర్-17 కబడ్డీ, అండర్-14 తైక్వాండో, అండర్-14, 17 స్పీడ్‌బాల్, అండర్-17 జూడో, అండర్-14, 17 పెన్సింగ్, అండర్-17 కుడో పోటీలను నిర్వహించారు. వీటితో పాటు అండర్-14 తైక్వాండో, అండర్-17 బాల్ బ్యాడ్మింటన్ 2 జాతీయస్థాయి పోటీలను నిర్వహించారు.



నల్గొండలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల మార్చ్‌పాస్ట్‌లో నల్గొండ జిల్లా క్రీడాకారులు

క్రీడావని

39 క్రీడాంశాల్లో.. 125 మంది జాతీయస్థాయి పోటీలకు

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంవత్సరం సుమారు 39 క్రీడాంశాల్లో ఆయా రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సుమారు 125 మంది బాలబాలికలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు సుమారు 200 మందికి పైగా క్రీడాకారులు వెళ్లారు.

9 నుంచి జాతీయ స్థాయి పెన్సింగ్ పోటీలు

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి నల్గొండలో అండర్-14, 17 జాతీయస్థాయి పెన్సింగ్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు రానున్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్‌జీఎఫ్ అధికారులు చేస్తున్నారు.

సమర్థమంతంగా పోటీలను నిర్వహిస్తున్నాం..

ముల్క నాగిరెడ్డి, ఎస్‌జీఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి



ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో క్రీడా పోటీలను సమర్థమంతంగా నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు ఎనిమిది రాష్ట్రస్థాయి పోటీలను, రెండు జాతీయస్థాయి పోటీలను నిర్వహించాం. పలు క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన సుమారు 40 మందికి పైగా క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు పంపించాం. ఇటీవల నిర్వహించిన తైక్వాండో, బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విద్యార్థి ప్రతిభకు ఎస్‌జీఎఫ్ వేదికగా నిలుస్తోంది.

రెండుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను..

– దుగ్యాల శ్రీకాంత్



ప్రస్తుతం నల్గొండ పట్టణంలోని మమత హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. డిసెంబర్‌లో మునుగోడు మండలంలోని పలివెల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యాను. అంతకుముందు కూడా ఒకసారి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు కృషి చేస్తున్నాను.

క్రీడా ప్రతిభకు ఎస్‌జీఎఫ్ వేదిక..

– బొమ్మపాల గిరిబాబు, పీఈటీ



పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల క్రీడా ప్రతిభకు ఎస్‌జీఎఫ్ వేదికగా నిలుస్తుంది. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారుల్లో ఎంతో మంది రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల వైపు ఆసక్తి కనబర్చి ఎస్‌జీఎఫ్ ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగాల్లో కలుగుతున్న రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలి.

అవిశ్రాంత ఉపాధ్యాయుడు

- ప్రతిఫలం ఆశించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన
- రెండేళ్లుగా పూర్తి సమయం విద్యార్థులతోనే


పాఠశాలలో చిన్నారులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తోన్న విశ్రాంత ఉపాధ్యాయుడు రవీందర్

మఠంపల్లి, న్యూస్‌టుడే:

మనకున్న మంచి ఆశయాలను ఆచరణలో పెట్టగలిగినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుంది. సేవా భావం ఉండాలే కానీ అది ఏ రూపంలోనైనా, ఏవయస్సులోనైనా నెరవేర్చుకోవచ్చు. ఇలాంటి సద్గుణాలను బాల్యం నుంచే పుణికి పుచ్చుకున్న ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు పదవీ విరమణ పొందాక కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా పాఠ్యాంశాలను బోధిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విధి నిర్వహణలో వృత్తి ధర్మాన్ని ఏనాడూ విడనాడని ఆయన ఉత్తమ ఉపాధ్యాయుడిగా రెండు పర్యాయాలు ఎంపిక కావడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నగదు పురస్కారాన్నీ అందుకున్నారు. విద్యారంగంలో ఎమ్మార్పీ వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్లలో 1999 నుంచి ఐదేళ్ల పాటు మండల రిసోర్స్ పర్సన్‌గా పనిచేసి ప్రాథమిక విద్యలో సమూల మార్పులకు తనవంతు కృషిచేశారు. తన పదవీ కాలంలో మండల స్థాయిలో రెండు సార్లు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 2015లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ద్వారా రవీందర్ రూ.10వేల నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

ఆదర్శం

రెండేళ్లుగా ఉచిత విద్యాబోధన

హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామానికి చెందిన అనుముల రవీందర్‌కు మఠంపల్లి మండలంతో సుదీర్ఘ అనుబంధం ఉంది. బీఎస్సీ, బీఎడ్ పూర్తయ్యాక దాదాపు 23 సంవత్సరాలు ఇక్కడే వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించారు. పెదవీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏగా పనిచేస్తూ అక్కడే 2015లో పదవీ విరమణ పొందారు. అప్పట్లో చౌటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు లేక పదోతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తికాని విషయాన్ని తెలుసుకున్న రవీందర్ ఆ విద్యా సంవత్సరమంతా ఎలాంటి ప్రతిఫలాన్ని తీసుకోకుండా అక్కడ పనిచేశారు. 2016లో ఉపాధ్యాయ ఖాళీలు పూర్తిచేయడంతో కొద్దినెలలు ఇంటి వద్దే ఉన్నారు. అనంతరం ఇదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేని విషయాన్ని తెలుసుకుని తన సేవలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఇక్కడ ప్రస్తుతం 170మంది విద్యార్థులు ఉన్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని కూడా ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందుకు సరిపడా ఉపాధ్యాయులను ఇవ్వకపోవడంతో రవీందర్ సేవలు అవసరమయ్యాయి. పూర్తి సమయాన్ని ఇక్కడే గడుపుతూ చిన్నారులకు జీకే, విద్యా విషయక రంగాల్లో శిక్షణ ఇస్తూ ఉపాధ్యాయులకు తన సలహాలు, సూచనలను అందించడంతో పాటు. విద్యా బోధన చేస్తున్నారు.


తెలంగాణ ప్రభుత్వ పురస్కారం అందుకున్న అనంతరం సహచర ఉపాధ్యాయులతో రవీందర్(పాత చిత్రం)

అదృష్టంగా భావిస్తున్నా..:

అనుముల రవీందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు



పేద వర్గాల విద్యార్థులు అధికంగా ఉండే ప్రభుత్వ పాఠశాలలో సేవలందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. దాదాపు మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన నాకు చిన్నారులకు ఉచితంగా బోధన చేయాలన్న సంకల్పంతోనే ఇక్కడ రెండేళ్లుగా పనిచేస్తున్నాను. ఇక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో కొంతకాలం సైన్స్ పాఠ్యాంశాలు చెప్పాను. సంబంధిత ఉపాధ్యాయుడు రావడంతో ప్రాథమిక పాఠశాలలో సేవలందించాలన్న తలంపు కలిగింది. ఓపిక ఉన్నంత వరకూ పనిచేయాలని ఉంది.



ఉపాధి శిక్షణ..

భవితకు రక్షణ

- ★ బాలెంల ఉన్నత పాఠశాలలో కుట్టు, అల్లికలపై శిక్షణ
- ★ వసతులు సమకూర్చిన స్ప్రెడ్ సంస్థ

చిన్నారి

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే:

పాఠశాల దశ నుంచే విద్యార్థులకు జీవనోపాధులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో ఆడపిల్లలు కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు సర్కారు బడుల్లో కుట్టు, అల్లికలపై శిక్షణ ఇస్తోంది. ఇందుకు ప్రభుత్వం అన్ని వసతులూ సమకూర్చకపోవడంతో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణలు సక్రమంగా ఇవ్వడం లేదు. సూర్యాపేట మండలంలోని బాలెంల జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు స్ప్రెడ్ సహకారం అందిస్తుండటంతో చిన్నారులు కుట్టు, అల్లికలను నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఏటా 50 నుంచి 60 మంది బాలికలు తర్ఫీదు పొందుతున్నారు. బాలెంల పాఠశాలలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో ఇప్పటి వరకు 300 మందికి పైగా బాలికలు శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారిలో కొందరు పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటి కుట్టు పనిచేస్తే కుటుంబ ఆర్థికి పరిపుష్టికి దోహద పడుతున్నారు.

శిక్షణతో విద్యార్థుల ప్రతిభ

బాలెంల జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలకు కుట్టు శిక్షణ ఇవ్వడానికి స్ప్రెడ్ స్వచ్ఛంద సంస్థ పది కుట్టు మిషన్లు వితరణగా ఇచ్చింది. తర్ఫీదు ఇవ్వడానికి శిక్షకురాలికి పారితోషికం ఇస్తున్నారు. శిక్షకురాలు రోజూ విద్యార్థినులకు కుట్టు శిక్షణ, అల్లికలపై శిక్షణ ఇస్తున్నారు. పూసలతో దండలు, రంగుదారాలు, క్విల్లింగ్ పేపరుతో తయారు చేసే గాజులు, చెవికమ్మలు, పర్సులు, చేతి సంచులు, బొకేలు, బొమ్మలు, పూలకుండీలు, గ్రీటింగ్‌కార్డుల తయారీ నేర్పుతున్నారు. రెడిమేడ్ వస్త్రాలపై వివిధ ఆకృతిలో అల్లికలు, పంజాబీ(డ్రెస్సులు), యువతులు ధరించే వివిధ రకాల వస్త్రాలు, పలు రకాల జాకెట్లు, పలు ఆకృతుల్లో వస్త్రాలు కుట్టడంపై శిక్షణ ఇస్తున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన పర్సులు, గ్రీటింగ్‌కార్డులు, పూలకుండీలు, దుస్తులను 2016 జనవరి 26న రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా సూర్యాపేటలోని పరేడ్ మైదానంలో ప్రదర్శించారు. కలెక్టర్ సురేంద్రమోహన్, జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి, జిల్లా విద్యాధికారిణి వెంకటనర్సమ్మ, పోలీసులు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. బాలికలు తయారుచేసిన వస్తువులను చూసి ముచ్చటపడి ప్రవాస భారతీయులు పద్మ, విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి కొనుగోలు చేశారు. వాటిని అమెరికాలో విక్రయిస్తే రూ.15 వేలు వచ్చాయని ప్రవాస భారతీయులు పేర్కొన్నారు.


బాలికలు తయారు చేసిన వివిధ రకాల వస్తువులు

మా దుస్తులను మేమే కుట్టుకుంటున్నాం:

పానుగంటి శ్రావణి, 9వ తరగతి



మొదట్లో నాకు కుట్టు శిక్షణ పొందాలనే ఆసక్తి లేదు. నా తోటి విద్యార్థులు నేర్చుకుంటుంటే చూసి నేనూ శ్రద్ధతో కుట్టు పని, అల్లికలు నేర్చుకున్నా. ఇప్పుడు మా దుస్తులను మేమే కుట్టుకుంటున్నాం.

భవిష్యత్తులో ఉపాధి పొందవచ్చు

ఆవుల శోభిత, 9వ తరగతి



భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినా కుట్టు, అల్లికలతో ఉపాధి పొందవచ్చనే ధీమా ఏర్పడింది. పాఠశాల దశలో జీవనోపాధి కోసం వృత్తి శిక్షణ పొందటం సంతోషంగా ఉంది. బడిలో శిక్షణ ఇవ్వటం అదృష్టంగా ఉంది.

ఫ్యాషన్ డిజైనర్ కావాలని ఉంది

బండారి భవాని, 9వ తరగతి

భవిష్యత్తులో కుటుంబానికి ఆసరాగా ఉంటామని ఆలోచించి పాఠశాల దశలో మాకు శిక్షణ ఇవ్వటం సంతోషంగా ఉంది. ఆసక్తితో కుట్టు పని నేర్చుకున్నా. భవిష్యత్తులో ఫ్యాషన్ డిజైనర్ కావాలనుకుంటున్నాను.

మా చెల్లెలి దుస్తులు నేనే కుట్టాను

దుర్గాభవాని, 9వ తరగతి

మా బడిలో దుస్తులు కుట్టడం, పూసలతో చేతిసంచులు, వడ్డాణం, బొకేలు, కీచైన్లు, గొలుసు అల్లడం నేర్చుకున్నాను. మా చెల్లెలు దుస్తులను నేనే కుట్టాను. మా దుస్తులు మేము కుట్టడంతో పాటు భవిష్యత్తులో ఉపాధి పొందడానికి శిక్షణ ఉపయోగపడుతుంది.

విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడం ఆనందంగా ఉంది

ఎం.పద్మ, శిక్షకురాలు

2012 సంవత్సరంలో ఆర్వీఎం ద్వారా ఎంపికై విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నా. భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేలా బాలికలకు శిక్షణ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. సంవత్సరానికి 50 నుంచి 60 మంది వరకు కుట్టు, అల్లికలపై తర్ఫీదు పొందుతున్నారు. శిక్షణకు స్ప్రెడ్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సహకారం మరువలేనిది.

శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి

జడ్పీ సీఈవో హనుమానాయక్

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేస్తున్నట్లు జడ్పీ సీఈవో హనుమానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ నిధులు, జనరల్ ఫండ్స్, ఎంపీ నిధులు, కృషియల్ బ్యాలన్స్ ఫండ్స్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 1148 గ్రామపంచాయతీలకు గాను 400 గ్రామ పంచాయతీల్లో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. జనవరి 26 వరకు మరో 400 గ్రామ పంచాయతీలను పూర్తిచేస్తామని వెల్లడించారు. మిగతా గ్రామాలను జూన్ 2వరకు పూర్తి చేసి శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.10కోట్ల వరకు మరుగుదొడ్ల నిర్మాణం చేసుకున్న వారి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ,వారంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా 2015-16, 2016-17 సంవత్సరాల దస్త్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 59 మండలాల్లో 36 మండలాల్లో తనిఖీలు పూర్తయ్యాయని చెప్పారు. జనవరి 31వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు పూర్తిచేస్తామన్నారు. గ్రామపంచాయతీల ఇంటిపన్నులను మార్చి 31 వరకు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉండగా ఇటీవల 6పోస్టులను భర్తీ చేశామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందే ఖాళీల భర్తీ చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సార సరస్వతి, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



దస్త్రాలను పరిశీలిస్తున్న హనుమానాయక్

భవిష్యత్తు రోబోటిక్ ఇంజనీరింగ్‌దే

జేఎన్‌టీయూ చీఫ్ ఎగ్జామినర్ కామాక్షి ప్రసాద్

డి.మల్కాపురం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : రాబోయేది రోబోటిక్ ఇంజినీరింగ్ యుగమని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకుపోవాలని జేఎన్‌టీయూ చీఫ్ ఎగ్జామినర్ డాక్టర్ కామాక్షి ప్రసాద్ పేర్కొన్నారు. దండు మల్కాపురం శివారులోని అశోకా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన 'భవిష్యత్‌లో ఐటీ ట్రెండ్స్, ఉపాధి అవకాశాలు' అనే సెమినార్‌ను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు వ్యక్తిత్వ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. సుమారు 40 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(సీఎస్‌ఈ) విద్యార్థులు ఈ సెమినార్‌కు హాజరై వక్తల ప్రసంగాలను విని కొత్త విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరులోని ప్రముఖ ఐటీ కంపెని ఎక్సెంచర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మధూర్ కుమార్ శ్రీనివాసన్, టీం లీడర్ డాక్టర్ గురు ప్రసాద్, కళాశాల సెక్రటరి హరీష్, డైరెక్టర్ అర్జున్, ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.



కామాక్షి ప్రసాద్‌కు జ్ఞాపికను అందిస్తున్న కళాశాల కార్యదర్శి హరీష్



దత్తప్పగూడెంలో వ్యవసాయబావి నుంచి నీరు తెచ్చుకుంటున్న శ్రీరాంనగర్‌కాలనీ మహిళలు

తాగునీటికి తిప్పలు

- ★ ఎమ్మెల్యే దత్తత గ్రామంలో మహిళల తంటాలు
- ★ వ్యవసాయ బావుల నుంచి తెచ్చుకుంటున్న వైనం

దత్తప్పగూడెం(మోత్కూరు), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే దత్తత గ్రామమైన దత్తప్పగూడెంలోని శ్రీరాంనగర్‌కాలనీలో మహిళలు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. దత్తప్పగూడెం-పాలగుడు గ్రామాల మధ్య హెచ్‌డీపీఈ పైపులైనుపై ఇటీవల కొత్త విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఈ కాలనీకి కృష్ణా నదిజలాల సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా కాలనీవాసులు వ్యవసాయ బావుల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కాలనీలో బోరుండగా తగినంత నీరు అందించటం లేదు. ఏడాది క్రితం మరో బోరు తవ్వినప్పటికీ మోటారు ఏర్పాటు చేయకపోవటంతో నీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతం కొత్త పైపులైను ఏర్పాటు చేసి మోటారును బిగిస్తే కొంత నీటిసౌకర్యం కలుగుతుంది. కృష్ణాజలాల నీటిని విడుదల చేయించినా సమస్య పరిష్కారమవుతుందని స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ఎలుగు పార్వతమ్మ అన్నారు. ఈ నీటి సరఫరా నిలిచిపోవడంతో వంద కుటుంబాలకు తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కృష్ణానీటిని పునరుద్ధరిస్తాం

కె.వెంకటనర్సయ్య, ఎంపీడీవో, మోత్కూరు

పైపులైను ధ్వంసం చేయటం వల్ల సరఫరా నిలిచిపోయినట్లు తెలిసింది. కృష్ణా జలాల సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటాం. వెంటనే విద్యుత్తు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

బావుల వద్ద తెచ్చుకోవటం ఇబ్బందిగా ఉంది:



కొత్తోజు సుగుణమ్మ

వ్యవసాయబావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవటం ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం మహిళల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నీటి సమస్యను పరిష్కరించాలి. మహిళల ఇబ్బందులు తీర్చాలి.

కృష్ణా నీరు అందించాలి



ఎలుగు సత్తెమ్మ

కృష్ణానీరు రాకనే నీటి కష్టాలు మొదలయ్యాయి. ఉన్న ఒక్కబోరు నీరు అందించటం లేదు. నీరున్న బోరుకు మోటార్ లేదు. మోటరైనా వేయాలి. కృష్ణానీటినైనా అందించాలి. ఎండాకాలం రాకముందే మాకు నీటికష్టాలు మొదలయ్యాయి.

రాస్తారోకో

దత్తప్పగూడెం(మోత్కూరు), న్యూస్‌టుడే: దత్తప్పగూడెంలోని శ్రీరాంనగర్‌కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ఎలుగు పార్వతమ్మ ఆధ్వర్యంలో మహిళలు, గ్రామస్థులు వలిగొండ-తొర్రూరు రోడ్డుపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నెల రోజులుగా నీటిసమస్య ఎదుర్కొంటున్నా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. రాస్తారోకోలో వల్లందాసు వెంకటేష్, ముక్కెర్ల నరేష్, గుండు యాదగిరి, ఎం.మల్లేశ్, జి.మహేష్, ఆంజనేయులు, మత్స్యగిరి, ఐలయ్య, చంద్రయ్య, సైదులు, నర్సయ్య, రాఖేష్‌రెడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



దత్తప్పగూడెంలో రాస్తారోకో చేస్తున్న శ్రీరాంనగర్ కాలనీ వాసులు

బంగారు తెలంగాణలో భాగమే 24 గంటల కరెంటు

మోత్కూరు, న్యూస్‌టుడే: బంగారు తెలంగాణలో భాగమే 24 గంటల విద్యుత్తు సరఫరా అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. శనివారం ఎంపీపీ ఓర్సు లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 24 గంటల కరెంటు వద్దని, భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని అనేక మంది తన దృష్టికి తెచ్చారని తామీ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. ఉదయం 6 గంటలు, రాత్రి 6 గంటల కరెంటు సరిపోతుందని రైతులు చెబుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రమంతా ఒకేరకమైన విద్యుత్ విధానం ఉండాలని ముఖ్యమంత్రి అలోచించి నిర్ణయం తీసుకుంటారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలోనూ ఎంపీటీసీ సభ్యులు సూరారం యాదగిరి, ఎ.పద్మ, బొమ్మగాని అంజమ్మ తదితరులు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా వద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.



మోత్కూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

నల్గొండ వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల గ్రంథాలయాల సంస్థల అధ్యక్షులు రేకల భద్రాద్రి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. శనివారం నల్గొండలో జరిగిన ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై మాట్లాడారు. ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామన్నారు. నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, ఇన్‌ఛార్జి కార్యదర్శి పి.శుక్లాదేవి, సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్.వేణుగోపాలాచార్యులు, జిల్లా అధ్యక్షుడు ఎల్.ఎన్.రెడ్డి, కార్యదర్శి ఎస్.శ్రవణ్‌కుమార్, సుమతి, కట్టా నాగయ్య, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.



మూడు జిల్లాల అధ్యక్షులను సన్మానిస్తున్న గ్రంథాలయ ఉద్యోగులు

సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం: 538.30 అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల: 7,191 క్యూసెక్కులు
కుడి కాల్వద్వారా నీటి విడుదల: 9,304 క్యూసెక్కులు
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల: నిల్
సాగర్ జలాశయానికి నీటిరాక : 1,980 క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం : 869.30 అడుగులు
శ్రీశైలం జలాశయానికి నీటిరాక : నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల : 2,032 క్యూసెక్కులు
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల: 18,710 క్యూసెక్కులు

మిస్టర్ తెలంగాణగా రాహుల్

భువనగిరి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం రాత్రి పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి శారీరక దారుఢ్య పోటీలలో హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన రాహుల్ మిస్టర్ తెలంగాణగా ఎంపికైనట్లు కార్యక్రమ నిర్వాహక ఇన్‌ఛార్జి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు 50 కిలోల నుంచి 100 కిలోల వరకు 10 విభాగాలలో జరిగాయి. అన్ని విభాగాల్లో నుంచి నిర్వహించిన పోటీలలో 65 కిలోల విభాగం నుంచి రాహుల్‌ను ఎంపిక చేశామని తెలిపారు. మిస్టర్ తెలంగాణగా ఎంపికైన రాహుల్‌కు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రూ.25 వేలను నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మిస్టర్ ఇండియా పోటీలకు తెలంగాణ నుంచి 10 మందిని ఎంపిక చేశారు. పోటీలను తిలకించేందుకు సినీ హీరో సుమన్ హాజరయ్యారు. మిస్టర్ తెలంగాణగా ఎంపికైన రాహుల్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు జడల అమరేందర్ గౌడ్, పుర అధ్యక్షురాలు సుర్వి లావణ్య, న్యాయనిర్ణేతలు మోహన్‌రావు, మక్తశం అలీ, అప్ప, తెరాస నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అనిల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



పోటీలలో దేహదారుఢ్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

౯ నుంచి గోదాదేవి ఉత్సవాలు

వెంకటాపురం (వలిగొండ), న్యూస్‌టుడే: ఈనెల 9 నుంచి 13 వరకు ధనుర్మాస మహోత్సవంలో భాగంగా శ్రీ ఆండాళ్ (గోదాదేవి) అమ్మవార్ల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 16 నుంచి ప్రారంభమైన ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అధ్యయనోత్సవాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం చిన జీయర్‌స్వామి దర్శించుకుని ఆశీర్వచనాలు పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ చినజీయర్‌స్వామి మంగళ శాసనములతో మత్స్యాద్రి ఆలయంలో ఈ ఉత్సవం జరుపుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

పరస్పర సహకారంతోనే విజయవంతం: కలెక్టరు

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వ స్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులందరం పరస్పర సహకారంతో ముందుకెళ్లి విజయవంతం చేస్తామని కలెక్టరు గౌరవ్ ఉప్పల్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పోలీసుల పాత్ర కీలకమైందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి సహాయం అందించాలని ఎస్పీ శ్రీనివాసరావును కోరారు. శనివారం జేసీ నారాయణరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో సిబ్బంది, అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత బ్రహ్మోత్సవాల కంటే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేకంగా 24 మంది ఈవోపీఆర్డీలు, 48 మంది పంచాయతీ కార్యదర్శులు, 240 మంది వివిధ వర్కర్లు, చెత్తసేకరణకు ప్రత్యేకంగా నాలుగు ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశమున్నందున విద్యుత్తు ప్రమాదాలు చోటుచేసుకోకుండా వైరింగ్‌ను ఇన్సులేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాత్రివేళలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమవారం జిల్లాస్థాయి అధికారులతో కలెక్టరేట్‌లో తిరిగి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా నియంత్రికను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గట్టు కింద నుంచి పరిసర ప్రాంతాలంతా సీసీ కెమెరాలతో పాటుగా డ్రోన్ కెమెరాతో నిఘాను ఏర్పాటు చేస్తాం. ఎప్పటికప్పుడు భారీ తెరల ద్వారా వాటిని పరీక్షిస్తూ సూచనలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నల్లా వెంకన్న, ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచి మల్గ రమణ, ఏసీ సులోచన, ఆలయ ఈవో సైకం అంజానారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య, ఎంపీడీవో గుర్రం సురేష్, తహసీల్దారు విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, సీఐ క్యాస్ట్రోరెడ్డి, ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నల్గొండ కలెక్టరు గౌరవ్ ఉప్పల్, ఎమ్మెల్యే వేముల వీరేశంలు

పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్పీ... చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గట్టుకింద వాహనాలకు ఏర్పాటు చేసే పార్కింగ్ స్థలాలను ఎస్పీ శ్రీనివాసరావు, జేసీ నారాయణరెడ్డిలు పరిశీలించారు. పార్కింగ్‌ల వద్ద భారీకేడ్లు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. దీనికి తోడు పార్కింగ్ ప్రదేశాల్లో మరుగుదొడ్లు, నీటి వసతి కల్పించాలని తెలిపారు. గట్టుపై కల్యాణ మండపం, కోనేరు తదితర ప్రాంతాలను పరిశీలించారు.

యాదాద్రి పనులను వేగిరం చేయండి

అధికారులతో ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి సమీక్ష

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విస్తరణ, క్షేత్రాభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పెద్దగుట్ట లేఅవుట్ పనులను ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం సిద్ధించేలా పనులు వేగిరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొండపై జరుగుతున్న పనులన్ని జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు 'యాడా' కృషి చేయాలని ఆదేశించారు. పనులను పరిశీలించిన ఆయన 'యాడా' నిర్వాహకులు, సాంకేతిక కమిటీ అధికారులతో ఆయన సమీక్ష చేపట్టారు. భక్తుల మనోభావాలకు ఆటంకం కలగకుండా ఆలయ విస్తరణ త్వరితగతిన పూర్తయ్యేలా యత్నించాలన్నారు. ఇక ముందు ఆలస్యం జరగకుండా ఆరు నెలల్లో పనులు పూర్తయ్యేందుకు శిల్పులు, కాంట్రాక్టర్లు సమష్టి కృషి జరిగేలా చర్యలు చేపడుతామని 'యాడా' వైస్ ఛైర్మన్ కిషన్‌రావు విలేకరులతో చెప్పారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ ఆరు నెలల్లో పనులు పూర్తయ్యేందుకు శ్రమిస్తామన్నారు. భూపాల్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో 'యాడా' ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, యాడా నిర్వాహకులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శించిన ఐజీ శివధర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీస్సులు

పూజలు

ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి, 'యాడా' వైస్ ఛైర్మన్ కిషన్‌రావు, ఈఎన్‌సీ రవీందర్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించి పూజలు జరిపారు. శనివారం పనుల పరిశీలనకు వచ్చిన వీరు తొలుత బాలాలయాన్ని సందర్శించి దైవదర్శనం చేసుకున్నారు. దర్శన అనంతరం వీరికి పూజారులు శ్రీ స్వామి ఆశీస్సులు అందజేశారు.

ఆలయంలో ఆరాధనలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే : భక్తులు ఎందరికో ఇలవేల్పుగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆరాధిస్తూ శనివారం నిత్యపూజలు కొనసాగాయి. బాలాలయంలోని ప్రతిష్ఠా మూర్తులకు హారతి నివేదన జరిపిన పూజారులు ఉత్సవ మూర్తులకు అభిషేకం, అర్చన చేపట్టారు. పంచామృతంతో అభిషేకించిన శ్రీ స్వామి అమ్మవార్లను తులసీ పత్రాలతో అర్చించారు. కవచమూర్తులకు స్వర్ణ పుష్పార్చన జరిగింది. మహామండపంలో సహస్రనామ పఠనాల మధ్య అష్టోత్తరం, సాయంత్రం వేళ వేదమంత్రోచ్చరణలతో అలంకార సేవోత్సవం నిర్వహించారు. మండపంలో శ్రీ సుదర్శన నారసింహ హోమం, నిత్యాకల్యాణోత్సవ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో విష్వక్సేన ఆరాధన, జంధ్యధారణ పర్వాలను విశేషంగా చేపట్టి విశిష్టతను వివరించారు. రాత్రి ప్రతిష్ఠామూర్తులకు ఆరాధన, సహస్రనామార్చన నిర్వహించారు.

- చరమూర్తుల ఆలయంలో రామలింగేశ్వరుడిని ఆరాధిస్తూ నిత్యపూజలు జరిగాయి. అభిషేకం, అర్చనల్లో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

గోదాదేవి నోము

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున బాలాలయ మండపంలో మార్గళి వేడుకలు జరిగాయి. సుప్రభాతం నిర్వహించాక పూజారులు వైష్ణవ ఆచారంగా అమ్మవారిని గోదాదేవిగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై ఆసీనురాలును చేశారు. తన మనోవల్లభుడైన శ్రీరంగనాథుడిని సేవిస్తూ పాశుర పఠనంతో కూడిన సేవా పర్వాన్ని నిర్వహించారు. పాశుర విశిష్టతను పొంగళి నివేదన పర్వాలలో పూజారులు భక్తులకు వివరించారు. నివేదించిన ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

ముఖ్యుల సందర్శన

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని శనివారం పలువురు ముఖ్యులు సందర్శించి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించి పూజలు చేపట్టారు. ఐజీ శివధర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో బాలాలయాన్ని సందర్శించి పూజలు చేపట్టారు. ఆయనకు స్థానిక ఏసీపీ శ్రీనివాసాచార్యులు, సీఐ ఆంజనేయులు స్వాగతం పలికారు.

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సతీసమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించి పూజలు చేపట్టారు. దర్శన అనంతరం ఆయనకు పూజారులు శ్రీ స్వామి అమ్మవార్ల ఆశీస్సులు అందజేశారు.

నిత్యరాబడి

యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఖజానాలో శనివారం వివిధ విభాగాల ద్వారా రూ. 6,30,125 నిత్యరాబడి పద్దు కింద జమయ్యాయని దేవస్థానం ఈవో ఎన్.గీత తెలిపారు. ఈ రాబడిలో ప్రధాన పూజలతో రూ. 52,112 ప్రత్యేక దర్శనాలతో రూ. 39,350, వ్రతాలతో రూ. 28,500, కల్యాణకట్టతో రూ. 18,000, అద్దె గదులతో రూ. 40,460, శాశ్వత పూజలు రూ. 20,232, అన్నప్రసాదంతో రూ. 6,035, ప్రసాదాల విక్రయంతో రూ. 3,96,110 మిగతావి వివిధ విభాగాల ద్వారా చేకూరాయని ఈవో వివరించారు.

ప్రతిభతోనే ఉద్యోగావకాశాలు: వీసీ

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ప్రతిభతోనే ఉద్యోగావకాశాలు లభిస్తాయని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర, వొకేషనల్ కళాశాలలో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఉద్యోగ మేళాకు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని అవకాశాలను మెరుగుపరచుకోవాలన్నాని సూచించారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 4 ఉద్యోగ మేళాలు నిర్వహించి 800 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. డీఐఈవో హన్మంత్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలకు కావాల్సిన కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు మార్కెట్‌లో అనేక అవకాశాలున్నాయని వివరించారు. మేళాకు 1000 మంది విద్యార్థులు హాజరుకాగా 220 మంది ఉద్యోగ అర్హత సాధించారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతుల్లో ఆచార్య కంచె ఐలయ్య

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: దళితులకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లను అమలు చేయాలని ఆచార్య కంచె ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగం రాసిన సమయంలో ప్రైవేట్ రంగం లేదని, అప్పుడున్న ప్రభుత్వ, విద్యారంగంలో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలని రాశారన్నారు. నేడు ప్రభుత్వం రంగంలో 75 శాతం ప్రైవేట్‌గా మారుతోందని అన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ రంగం దళితుల అభివృద్ధికి అడ్డుగా ఉందన్నారు. ఇంటర్మీడియట్ విద్యను రద్దు చేసి పాఠశాలలో ఎల్‌కేజీ నుంచి 12వ తరగతి వరకు ఆంగ్ల భాషను అమలు చేస్తే దళితులు పూర్తి స్థాయి అభివృద్ధి చెందుతారన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, అప్పుడే రిజర్వేషన్ల వల్ల ఎవరికీ నష్టం కలగదని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయాలని, వారి రక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. మాదిగ మహిళ ప్రధాని అయినప్పుడే దేశంలో అసమానతలు తొలగిపోతాయని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ తరగతులలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మేడే పాపయ్య మాదిగ, వంగపల్లి శ్రీనివాసు, జిల్లా ఇన్‌ఛార్జి లింగాల పెద్దయ్య, సీనియర్ నాయకులు అల్లారం రత్నయ్య, కోండ్ర శంకర్, తులసిదాస్, ఏపీ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు రమణయ్య, ఎలిషాకుమార్, అల్మాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న కంచె ఐలయ్య



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
   ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
   బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
   సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్
2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
   ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
   బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
   సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
   డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్
3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
   ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
   బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
   సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
   డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ
4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
   ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
   సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్
5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
   ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
   సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్
6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
   ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
   ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
   బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
   సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
   డి) పై ముగ్గురూ
8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



   ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
   సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్
9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
   ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
   సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2
10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
   ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%
11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
   ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
   సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్
12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
   ఎ) 10.93% బి) 12.93%
   సి) 14.93% డి) 16.93%
13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
   ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
   బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
   సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
   డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
   ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
   సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు
15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
   ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
   సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య
16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
   ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
   సి) కోహిమా డి) గువహటి
17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
   ఎ) ముంబయి బి) బెంగళూరు
   సి) విశాఖపట్నం డి) హైదరాబాద్
18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
   ఎ) 12.73% బి) 16.73%
   సి) 20.73% డి) 24.73%
19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
   ఎ) దిల్లీ బి) బెంగళూరు
   సి) చెన్నై డి) ముంబయి
20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
   ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
   సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.


ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?

A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.


A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).



Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)


Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

బింబా & బుజ్జీ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

స్త్రీనిధి కింద మహిళలకు రూ. 213 కోట్ల రుణాలు

ఉమ్మడి జిల్లా స్త్రీనిధి రీజనల్ మేనేజర్ వెంకటరమణ

నూతనకల్, న్యూస్‌టుడే: ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సకాలంలో చెల్లిస్తున్న మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి కింద రూ. 213 కోట్లు రుణాలు అందించనున్నట్లు ఉమ్మడి జిల్లా స్త్రీనిధి రీజనల్ మేనేజర్ రామగిరి వెంకటరమణ తెలిపారు. స్త్రీనిధి రుణాలపై నూతనకల్ మండల సమాఖ్యలో శనివారం నూతనకల్, మద్దిరాల తుంగతుర్తి మండలాల సంఘబంధాల అధ్యక్షులకు, వీవోఏలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ జిల్లాకింద రూ. 91 కోట్లు, సూర్యాపేట జిల్లాకు రూ. 52 కోట్లు, యాదాద్రి జిల్లాకు రూ. 70 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు స్త్రీనిధి కింద నల్లగొండ జిల్లా రూ. 61.25 కోట్లు మహిళా సంఘాలకు రుణాలు అందించి రాష్ట్రంలో రెండోస్థానంలో ఉందన్నారు. సూర్యాపేట జిల్లాకు రూ. 34.77 కోట్ల రుణాలు అందించి రాష్ట్రంలో నాలుగోస్థానంలో నిలిచిందని, యాదాద్రి జిల్లాకు రూ. 36.65 కోట్ల రుణాలు అందించి రాష్ట్రంలో 11వ స్థానంలో ఉందని చెప్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలో స్త్రీనిధికింద గతంలో రుణాలు తీసుకొని చెల్లించాల్సిన బకాయిలు రూ. 15.95 కోట్లు ఉన్నాయని, వీటి వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మేనేజర్ ఆనంద్ శోభారాణి, ఏపీఎం కరుణాకర్, నూతనకల్, తుంగతుర్తి సంఘమిత్ర అధ్యక్షురాళ్లు గుణవతి, స్వప్న, సీసీలు సరస్వతి, నాగార్జున్‌రెడ్డి, ముత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో వివరాలు తెలుపుతున్న రామగిరి వెంకటరమణ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాటీనీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు: హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC (TTD) — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా (maa) — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

GEMINI — **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాచ్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX — **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సిక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

-న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి-4444, జెఆర్‌సి-321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఒ-632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి
సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

ఏకాగ్రత సాధించలేకపోతున్నాం:



పాక మౌనిక, విద్యార్థిని, తుర్కపల్లి

ఉదయం చలిలో 9 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాం. ఇంటి నుంచి 7గంటలకే బయలుదేరాల్సి వస్తోంది. అంత పొద్దున్నే ఇంట్లో అన్నం, అల్పాహారం తయారు కావడం లేదు. రాత్రి 7 గంటలకు భోజనం చేసి తిరిగి మధ్యాహ్నం మధ్యాహ్న భోజనం వరకు ఏమి తినక పోవడంతో ఆకలి తీవ్రంగా ఉంటోంది. ప్రత్యేక తరగతుల్లో చదువుతున్నా ఏకాగ్రత కుదరటం లేదు.

ప్రభుత్వమే అల్పాహారం ఏర్పాట్లు చేయాలి:



ఎలగందుల మహేష్, ప్రధాన కార్యదర్శి, ఆలేరు యువజన కాంగ్రెస్

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం సముచితం. తరగతులకు హాజరయ్యే విద్యార్థులు రాత్రి 7 గంటలకు తిని మళ్లీ మధ్యాహ్నం 1 గంటకు తినడం వల్ల వారి ఆరోగ్యంపై ప్రభావపడి చదువుల్లో రాణించలేరు. ఉత్తమ ఫలితాల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల ఆశయం నెరవేరదు. స్నాక్స్ అందిస్తే ఫలితం అంతంత మాత్రమే. ప్రభుత్వం, అధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీలతోనే ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించేలా ఏర్పాట్లు చేయాలి.

ఇబ్బందులు తప్పడం లేదు:



ఎస్.భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు, ఆత్మకూర్(ఎం) ఉన్నత పాఠశాల

ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పది విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం 8 నుంచే సంసిద్ధత తరగతులు నిర్వహిస్తున్నాం. మా పాఠశాలకు 5 నుంచి 10 కిలోమీట్ల దూరం నుంచే వచ్చే విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. ఉదయం ఏమి తిన కుండానే విద్యార్థులు హాజరవుతున్నారు. ఉదయం పాఠశాలలో ఉదయం నిర్వహించే ప్రార్థనలో కొందరు కళ్లుతిరిగి కింద పడిపోతున్నారు. స్నాక్స్ పంపిణీకి అధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. గ్రామీణ ప్రాంతం కావడంతో స్నాక్స్ పంపిణీకి దాతలు ముందుకు రావడంలేదు.

ఆకలి చదువులు

- నవంబర్ నుంచి ప్రత్యేక తరగతులు..
- నేటికీ అందని అల్పాహారం
- అర్ధాకలితోనే విద్యార్థుల పఠనం

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే:

ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉదయం 8 గంటలకే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. వారికి స్నాక్స్, అల్పాహారం వంటి ఏర్పాట్లు చేయక పోవడంతో మధ్యాహ్నం భోజనం వడ్డించే వరకు ఆకలితో అలమటించాల్సి వస్తోంది. మధ్యాహ్నం వరకు ఏమి తినకుండా విద్యార్థులు నీరసించి పోతున్నారు. గతంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఇప్పుడు అలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో విద్యార్థులు ఆకలితో ఏకాగ్రతో చదువలేకపోతున్నారు.

శారీరకంగా, మానసికంగా ఎదిగే వయస్సు పిల్లలకు పోషకాలతో కూడిన సమతుల ఆహారాన్ని వేళల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలి. అప్పుడే వారు చదువు, ఇతర అంశాల్లో రాణిస్తారు. కానీ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహిస్తుండటంతో అర్ధాకలితో అలమటిస్తూ చదువుకుంటున్నారు. ఈ ఏడు పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించారు. సోమవారం నుంచి శనివారం పాఠశాల పనిదినాల్లో ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. సోమవారం-తెలుగు, మంగళవారం-భౌతిక రసాయన శాస్త్రం, బుధవారం- ఆంగ్లం, గురువారం- గణితం, శుక్రవారం- జీవశాస్త్రం/హిందీ, శనివారం- సాంఘికశాస్త్రం తరగతులను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఇంట్లో ఏమి తినకుండానే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్న భోజనం వరకు ఆకలితో చదువులపై ఏకాగ్రత చూపలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఆకలిలో ఏకాగ్రత కుదరక మెరుగైన ఫలితాలు ఎలా సాధిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పరిసర ప్రాంతాల నుంచి ఎక్కువగా విద్యార్థులు వస్తున్నారు. కొన్ని పాఠశాలలు మినహా మిగతా ప్రభుత్వ ఉన్నత పాఠశాలన్ని మండల కేంద్రాలు, ఇతర గ్రామాల్లోనే ఉన్నాయి. గ్రామీణ విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో పాఠశాలలకు హాజరవుతుండగా బస్సు సౌకర్యంలేని గ్రామాల విద్యార్థులు 5 నుంచి 10 కిలోమీటర్ల వరకు సైకిళ్లపై పాఠశాలలు చేరుకుంటున్నారు. వీరంతా ఉదయం 7 గంటలకు ఇళ్ల నుంచి బయలుదేరుతున్నారు. చలి కాలం కావడంతో తమ కూతురుకు పాఠశాలకు వెళ్లే సమయానికి ఆహారం సిద్ధం చేయలేకపోతున్నామని ఓ తల్లి వాపోయింది. రాత్రి 7 గంటలకు తిని మర్నాడు మధ్యాహ్నం ఒంటి గంట వరకు సుమారు 14 గంటల సమయం పడుతుండటంలో ఆరోగ్యం దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థుల సంఖ్య ఇలా..

యాదాద్రి జిల్లాలో మొత్తం 153 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2,857 మంది బాలికలు, 2,704 మంది బాలురు ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారు. వీరంతా ఆయాపాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులుకు హాజరవుతున్నారు.



ఆత్మకూరు (ఎం)లో ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

గతంలో ఇలా...

2015-16 విద్యాసంవత్సరంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఆకలిని తీర్చేందుకు స్నాక్స్ అందించారు. అందుకోసం అయ్యే వ్యయాన్ని ఆయాపాఠశాలలకు మంజూరైన ఆరెమ్మెస్ నిధుల వడ్డీ డబ్బులను వినియోగించుకోవాలని విద్యాశాఖాధికారులు సూచించారు. దీంతో ప్రధానోపాధ్యాయులు బిస్కెట్లు, పల్లీ పట్టీల వంటి స్నాక్స్‌ను విద్యార్థులకు అందించి వారి ఆకలిని కొంతమేర తీర్చగలిగారు. గత సంవత్సరం నుంచి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నా స్నాక్స్ కోసం నిధులను మంజూరు చేయకపోవడంతో క్షేత్ర స్థాయిలో ప్రధానోపాధ్యాయులు తల్లింద్రుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడక్కడ స్థానికంగా దాతలు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాల సాధన కోసం గత నవంబర్ 1 నుంచే ఉదయం వేళల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పది పరీక్షల సమయం దగ్గరపడుతుండటంతో ఉదయంతో పాటు సాయంత్రం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యాశాఖాధికారుల నిర్ణయించారు. దీంతో విద్యార్థులకు ఆకలి తిప్పలు ఎక్కువ కానున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజనం తయారు చేసే ఏజెన్సీలతో పాఠశాలల్లో పది విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం:

అనితారామచంద్రన్, కలెక్టర్ యాదాద్రి భువనగిరి

పది వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. స్నాక్స్ పంపిణీ కోసం చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో దాతలు ముందుకు వచ్చిన చోట్ల విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నాం. దాతలు లేని చోట్ల స్నాక్స్ పంపిణీకి అధికారులకు ఆదేశాలిచ్చాం. త్వరలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ జరుగుతుంది.

అప్పులు కాదు.. ఆత్మాభిమానం దక్కాలి: మంత్రి పోచారం

- ఒక్క పంటకు ఏడాదిలో రూ. 5,700 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడి
- రానున్నకాలంలో రైసస బాధ్యత కీలకమని స్పష్టీకరణ

చిట్యాల, న్యూస్‌టుడే: రైతు కుటుంబాలకు వారసత్వంగా దక్కాల్సింది అప్పులు, ఆత్మహత్యలు కాదని, ఆత్మాభిమానం దక్కాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. వచ్చే వ్యవసాయ పంటకాలం నుంచి ప్రభుత్వం రైతులకు సాగుపెట్టుబడి కింద ఎకరానికి ఒక్కో పంటకు రూ. 4వేల చొప్పున అందించనున్న నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు పెట్టుబడి మొత్తాన్ని ఏ పద్ధతిలో అందించాలనే విషయాన్ని తెలుసుకునేందుకు మంత్రి జి. జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పోచారం మాట్లాడుతూ వచ్చే సీజన్ నుంచే రైతులకు పెట్టుబడి అందించనున్నామన్నారు. రాష్ట్రంలో 71 లక్షల పైచిలుకు ఖాతాలున్నాయని, 1.42 కోట్ల పైచిలుకు ఎకరాల సాగుభూమి ఉన్నట్లు గుర్తించామన్నారు. అధికారులను రైతులను సమన్వయం చేసుకుని ఎరువులు, విత్తనాలు రైతులకు సీజన్ ప్రారంభానికి ముందే అందుబాటులో ఉంచాలని, గిట్టుబాటు ధర మార్కెట్లో లభించని పక్షంలో సమితులే దిగుబడులను కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కార్పస్‌ఫండ్‌ను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. మంత్రి జి. జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ సీజన్‌కు ముందు సాగు పెట్టుబడుల కోసం అప్పులు తేవడం పంట దిగుబడులు సరిగ్గా రాక, గిట్టుబాటు ధర లభించక అప్పులు మాఫీ చేయాలని రోడ్డెక్కడం ప్రతిఏటా గతంలో చూశామన్నారు. ఇలాంటి దృశ్యాలు ఇక ఉండవన్నారు. రైతులకు సాగుకింద అందించే పెట్టుబడిని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలా, పోస్టాఫీసుల ద్వారా అందించాలా, నగదు రూపంలోనే నేరుగా అందించాలా రైతులు అభిప్రాయాలను చెప్పాలని జగదీష్‌రెడ్డి కోరారు. బ్యాంకులలో జమచేస్తే గతంలో తీసుకున్న రుణాల కింద జమచేసుకునే అవకాశం ఉన్నందున పోస్టాఫీసుల ద్వారా అందించాలని సేంద్రియ రైతు పిశాటి సత్తిరెడ్డి కోరగా, మంత్రి పోచారం స్పందిస్తూ రాష్ట్రంలో 5600 గ్రామాల్లో మాత్రమే పోస్టాఫీసులు ఉన్నాయని 10వేల పైచిలుకు గ్రామాలున్నాయని ఇతర గ్రామాల రైతులు పోస్టాఫీసు ఉన్న గ్రామానికి వెళ్లి నగదును తీసకుంటారా అని ప్రశ్నించగా తీసుకుంటామని పలువురు రైతులు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, వ్యవసాయశాఖ కమిషనర్ జగన్మోహన్, ఉద్యానశాఖ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తెరాస నల్గొండ నియోజకవర్గ బాధ్యుడు కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆర్డీవో వెంకటచారి, జిల్లా వ్యవసాయాధికారి బి. నర్సింహారావు, సర్పంచి కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, ఎంపీపీ బట్టు అరుణ, జడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్, ఎంపీటీసీ సభ్యురాలు ఓర్సు లక్ష్మమ్మ, తహసీల్దారు సీహెచ్ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.



పోస్టాఫీసుల ద్వారా నగదు చెల్లింపు చేయడానికి అంగీకరిస్తూ చేతులెత్తిన రైతులు



పెద్దకాపర్తిలో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

ఈనాడు-ఈటీవీ **తెలంగాణ** నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

మునుగోడు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

చండూరు, న్యూస్‌టుడే : ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 21 వరకు నల్గొండలో జరిగే 36వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం బాగ్ కన్వీనర్ పేర్ల గణేశ్ కోరారు. శనివారం చండూరులో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడారు. నాయకులు స్వామి, రాజు, ప్రశాంత్, శివ, రాహుల్, నవీన్ పాల్గొన్నారు.

మంచి నీటి డబ్బాల పంపిణీ

తంగడపల్లి(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.15వేలు విలువ చేసే 13 మంచి నీటి స్టీల్ డబ్బాలను హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త మోహనకృష్ణ అందించారు. వీటిని శనివారం పాఠశాలలో సినీ నటులు గుండు సుదర్శన్, డాక్టర్ సుబ్రమణ్యం చేతుల మీదుగా బహుకరించారు. సర్పంచి ముటుకుల్లోజు దయాకరాచారి, ప్రధానోపాధ్యాయుడు బి.రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది ఫలితాలకు కొత్త ప్రణాళికలు


నాంపల్లిలో ప్రారంభమైన ప్రత్యేక పునశ్చరణ తరగతులు

● శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా 40 రోజుల ప్రణాళిక ● ప్రత్యేక వ్యూహంతో జిల్లా విద్యాశాఖ ముందడుగు

నాంపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. దీని కోసం కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మార్గదర్శకంలో 40రోజుల ప్రత్యేక ప్రణాళికకు రూపకల్పన చేసింది. ఈ ప్రణాళిక గత నెల 27 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రణాళికు పకడ్బందీగా అమలు చేసి పది ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో అధికారులు కసరత్తు చేస్తున్నారు.

మండలంలో..

నాంపల్లి మండలంలో మూడు ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఉన్నాయి. వీటిలో 485 మంది విద్యార్థులు పదో తరగతి విద్యనభ్యసిస్తున్నారు. వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సమయాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా విద్యాశాఖ ప్రతేక ప్రణాళికలు రూపొందించింది.

సమష్టి కృషితో సత్ఫలితాలు

పదో తరగతి విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించడంలో మండల స్థాయిలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యమవుతాయి. విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలో అందరికి సమాన బాధ్యతలు వర్తించేలా సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక తరగతులు కాల నిర్ణయ పట్టికను పకడ్బందీగా అమలు చేయాలి. పదో తరగతి విద్యార్థులపై బోధించే ఉపాధ్యాయులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ఉపాధ్యాయులు నిర్వహించే పరీక్షల ఆధారంగా విద్యార్థుల ప్రగతిని వారంవారం సమీక్షించి దస్త్రాలో నమోదు చేయాలి. మండలంలోని అన్ని పాఠశాలల బోధన, అభ్యసన సంసిద్ధత కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా మండల విద్యాధికారి మానిటరింగ్ చేస్తూ అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించారు.

రోజూ పరీక్షలు

బోధన, అభ్యసన అనంతరం విద్యార్థులకు రోజూ చివరి పీరియడ్‌లో ఆయా సబ్జెక్ట్‌పై స్లిప్ టెస్ట్, ప్రతివారం లఘు పరీక్ష నిర్వహించాలి. పరీక్ష నిర్వహించాల్సిన పాఠ్యాంశాల గురించి విద్యార్థులకు ఒకరోజు ముందుగా తెలియజేయాలి. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల చరవాణి నంబర్లు సేకరించి అనుపస్థితి విద్యార్థుల విషయమై సంప్రదింపులు జరపాలి. బోధన, అభ్యసన సమయాలలో చరవాణిని పూర్తిగా నిషేధిస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

పకడ్బందీగా అమలు చేస్తాం..

గురువారావు, మండల విద్యాధికారి, నాంపల్లి



వందశాతం ఫలితాలు సాధించాలనే ఆశయంతో జిల్లా విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రోజువారి స్లిప్‌టెస్ట్‌లతో పాటు వారాంతంలో లఘు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధత చేయాలని సూచించాం. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి అమలుకు సన్నద్ధం చేస్తున్నాం.

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించేలా అధికారులు సూచనలు చేశారు. ఎస్‌ఏ 1 ఫలితాలను బట్టి విద్యార్థులను ఏ, బీ, సీ గ్రూపులుగా విభజించి 'సి' గ్రూప్ వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా సూచనలు చేశారు. విషయ బోధకుడు 'సీ' గ్రేడ్ విద్యార్థులకు తన సబ్జెక్ట్‌లో కనీస ఉత్తీర్ణత సాధించుటకు లఘు ప్రశ్నలు, అతిలఘు ప్రశ్నలు స్వతహాగా సిద్ధం చేసుకొని ప్రాక్టీసు చేయించాలి. అనుపస్థితి, స్థాయి పరంగా వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలి.

దినసరి ప్రత్యేక తరగతులు

విద్యాశాఖ రూపొందించిన 40 రోజుల పని దినాలతో కూడిన ప్రణాళికను అనుసరించి పదో తరగతి పరీక్షలలో నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు పాఠశాల సమయానికి అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. గతేడాది అక్టోబర్ 21 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుత ప్రణాళికలో తరగతుల సమయాన్ని పెంచారు. పాఠశాల ప్రారంభానికి ముందు ఉదయం 8 నుంచి 9.30 గంటల సమయం వరకు సాయంత్రం 4.45 నుంచి 5.45 గంటల సమయం వరకు ప్రత్యేక తరగతులు కొనసాగనున్నాయి. రోజు వారిగా ప్రత్యేక తరగతుల్లో బోధించే సబ్జెక్టులు పాఠం పేరుతో సహా ప్రణాళికలో పొందుపరిచారు.

విద్యార్థులకు కరాటే పోటీలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే : గట్టుప్పలలోని శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలురాం గుర్కా విద్యాదాయిని విద్యాలయంలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి షూటోరియా కరాటే బెల్టు పరీక్షలు దుర్గాప్రసాద్ మహారాజ్ రాష్ట్ర సభ్యుని సమక్షంలో నిర్వహించారు. మొత్తం 31 మంది విద్యార్థులు పాల్గొనగా.. వారిలో 11 మంది గ్రీన్ బెల్టును, 20 మంది పసుపు బెల్టును సాధించారు. సర్పంచి నామని జగన్నాథం, ప్రిన్సిపల్ సుధీర్‌బాబు, వినోద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నిక బరిలో నలుగురు అభ్యర్థులు

మునుగోడు, న్యూస్‌టుడే : మునుగోడు మండలంలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నిక ఈనెల 11న జరుగనున్న ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. కదిరే లింగంయాదవ్ (తెరాస), పులకరం భిక్షం (తెదేపా), బొమ్మ కంటి నర్సింహ (భాజపా), మునుకుంట్ల గోపాల్ (కాంగ్రెస్) నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 8న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలో విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 9న సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగింపు ఉంటుందన్నారు.

అసమానతలు లేని సమాజం రావాలి

మర్రిగూడ, న్యూస్‌టుడే : ప్రజాస్వామ్యయుత భారతదేశంలో అసమానతలు లేని సమాజం రావాలని రాష్ట్ర బహుజనుల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ ఆచార్య ప్రభంజన్‌యాదవ్ అన్నారు. శనివారం మర్రిగూడకు చేరుకున్న పూలే-అంబేడ్కర్ జాతర యాత్రను ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ప్రతి వ్యక్తి కుల, మతాలకు అతీతంగా సమాన హక్కులు పొందాలన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో బడుగు, బలహీన వర్గాలు సమాన హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం కన్వీనర్ సుధాకర్, మలిగ యాదయ్య, రవీందర్, కంచుకట్ల సుభాష్, ఈద రాములు, ప్రకాష్ పాల్గొన్నారు.


మర్రిగూడలో పూలే-అంబేడ్కర్ జాతర యాత్రను ప్రారంభిస్తున్న ఆచార్య ప్రభంజన్ యాదవ్

నియామకం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్‌కు చెందిన కడవేరు వెంకటేశం నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవానీ ప్రసాద్ నుంచి ఈ నియామక పత్రాన్ని వెంకటేశం శనివారం అందుకున్నారు. తనను ఈ పదవిలో నియమించినందుకు వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటించారు.

మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం దారుణం

మునుగోడు, న్యూస్‌టుడే : ఏబీసీడీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ చేస్తున్న న్యాయ పోరాటానికి పార్టీలకతీతంగా మద్దతిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేసేందుకు కుట్ర పన్ని మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం దారుణమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల వెంకన్నయాదవ్ పేర్కొన్నారు. తెరాస ప్రభుత్వ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం మండల కేంద్రంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి నేడు ఆ దళితులనే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు యాదయ్య, లింగస్వామి, భాస్కర్, అన్వర్, అశోక్, రాజశేఖర్, లింగస్వామి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

సర్వేల్(సంస్థాన్ నారాయణపురం), న్యూస్‌టుడే : మండలంలోని సర్వేల్ గ్రామంలో శనివారం హండ్రెడ్ ఫర్ హండ్రెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 245 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి, పంటి, బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచి మానుపాటి సతీష్‌కుమార్, రాంబాబు, నరేందర్‌రెడ్డి, శివ, విజయభాస్కర్, సందీప్‌రెడ్డి, మురళీ, చైతన్య, మనోహర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో శనివారం సీఎన్‌ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఏర్పుల అంజమ్మ, ఆస్పత్రి ఎండీ చిలుక నర్సింహారెడ్డి, వైద్యులు ఉమాకాంత్, వరూధిని, గణేష్, మార్కెటింగ్ రామకృష్ణ, అనీల్, ఏపూరి మహేష్, రాజు, శ్రీకాంత్, పెద్దగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

ఆరెగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : గొప్ప సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పిసాటి నాగరాజురెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బద్దం అంజయ్య పేర్కొన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పిసాటి శంకర్‌రెడ్డి, జంగయ్య, ఉమ, స్వామి, రమేష్, వెంకటేశం, భిక్షమయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచివేస్తున్నదని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్యగౌడ్ విమర్శించారు. రాజీవ్ భవన్‌లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంద కృష్ణ మాదిగను అరెస్టు చేసి జైలులో నిర్బంధించడం అన్యాయమని మల్లయ్యగౌడ్ అన్నారు. బేషరతుగా మంద కృష్ణను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి, రామచంద్రం, సుర్వి నర్సింహ, మల్కాపురం నర్సింహ, మదన్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్యగౌడ్

రైతు సమస్యలకే అధ్యయనం

గూడపూర్(మునుగోడు),న్యూస్‌టుడే: రైతుల సమస్యలను తెలుసుకోవడానికే తెలంగాణ రాజకీయ ఐకాస ఆధ్వర్యంలో అధ్యయన కార్యక్రమాన్ని చేపట్టినట్లు టీఐకాస జిల్లా అధికార ప్రతినిధి తోట నర్సింహచారి, జిల్లా ఛైర్మన్ పన్నాల గోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని గూడపూర్‌లో రైతు సమస్యలపై శాస్త్రీయ అధ్యయనం కార్యక్రమం చేపట్టారు. సర్పంచి దేశిడి యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం పూర్తి చేయాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్ - వలిగొండ మార్గం మధ్యలో జైకేసారం వద్ద నిర్మిస్తున్న వంతెనను త్వరితగతిన పూర్తి చేయించాలని టీ-మాస్ కార్యకర్తలు శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం డీఏవో సోమ్లానాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. పల్లె మధుకృష్ణ, గంజి జహంగీర్, పొట్ట శ్రీనివాస్, వెంకటేశం, అనిల్, శివ, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు ముమ్మర ఏర్పాట్లు

నాంపల్లి, న్యూస్‌టుడే : నాంపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు కర్నాటి రామలింగం కుమారుడు కర్నాటి శివకుమార్ జ్ఞాపకార్థం ఈనెల 10 నుంచి 12 వరకు నిర్వహించే ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు నాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మైదానాన్ని మట్టితో నింపి యంత్రాలతో చదును చేశారు. ఈ పోటీలను కలెక్టర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి: 2 కంట్రీస్
శ్రీనివాస: ఎంసీఏ

మునుగోడు

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

నాంపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ నిరుద్యోగ యువతకు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి కాశిమళ్ల అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ చేతుల మీదుగా కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 ఏళ్ల నిరుద్యోగ యువతకు 3నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీహెచ్.గిరిబాబు, గాలెంక గురుపాదం, జంపాల శ్రీకాంత్, యాదగిరి, బాలస్వామి, శ్రీను, దాసరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే:

జైకేసారం : చౌటుప్పల్ నుంచి వలిగొండకు వెళ్లే మార్గంలో జైకేసారం వద్ద నిర్మించే వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని టీమాస్ ఫోరం సభ్యులు శనివారం ఆర్డీవో సూరజ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల కన్వీనర్ పల్లె మధుకృష్ణ, శ్రీనివాస్, జహంగీర్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

పీపల్‌పహాడ్ : ప్రతి ఇంట్లో వ్యక్తి గత మరుగుదొడ్డిని తప్పకుండా నిర్మించుకోవాలని సామాజిక కార్యకర్త తాళ్ల యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పీపల్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆయన మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు యాదగిరమ్మ, వెంకట్‌రెడ్డి, అంజయ్య, నరేష్, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే : సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలని టీమాస్ మండల కన్వీనర్ ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో జరిగిన టీమాస్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆకుల వెంకట్రాం, రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు, న్యూస్‌టుడే : మంత్రి జగదీష్‌రెడ్డి గట్టుప్పల మండలంను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు కానీ.. ఎప్పటిలోగా చేస్తామని ప్రకటించలేదని మండల సాధన సమితి కన్వీనర్ ఇడెం కైలాషం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ నిరసన దీక్షలు మండలంను సాధించుకునేంత వరకు కొనసాగుతాయని చెప్పారు.

చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలి

కొయ్యలగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : చేనేత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ చేయాలని టీమాస్ జిల్లా కన్వీనర్ కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొయ్యలగూడెం గ్రామంలో తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక(టీమాస్) ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేశారు. అవ్వారు గోవర్ధన్, స్వామి, వెంకటేశ్, శ్రీనివాస్, పి.బిక్షపతి, జి.నర్సింహ, భిక్షం పాల్గొన్నారు.

గంజాయి నిందితులకు రిమాండ్

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే : నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టుకు చెందిన మందుల శ్రీనివాస్(27), పామనగుండ్లకు చెందిన బండారి సాయికుమార్(24)లను శనివారం రామన్నపేట కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్సై ఎన్.నవీన్‌బాబు తెలిపారు. వీరిద్దరు శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలపై వేర్వేరుగా 5కిలోల గంజాయిని నార్కట్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తూ రాచకొండ ఎస్‌వోటీ పోలీసులకు పంతంగి టోల్‌గేట్ వద్ద పట్టుబడ్డారు. వీరిపై కేసు నమోదు చేసి పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా రిమాండ్ విధించడంతో నల్గొండ జైలుకు తరలించారు. వీరికి గంజాయిని విక్రయించిన వ్యక్తి కోసం పోలీసులు విచారణ జరుపుతున్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 17 నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు నర్సిరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరూప, కౌశల్య, అరుణ, మంజుల పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై పోలీసుల అవగాహన

మర్రిగూడ, న్యూస్‌టుడే : మర్రిగూడ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాలను నమ్మొద్దని, పలు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండల్‌రెడ్డి, వాసవి, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పల్లగట్టుతండాల్లో శిథిలమైన సర్కారు బడి



పెద్దబాయిగూడెంలో బడి ఇలా.



బట్టోనిబాయిలో మూతబడిన పాఠశాల

మూత 'బడి'



సర్వేల్‌లో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల

సర్కాడు పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.కోట్ల వ్యవయంతో వివిధ పథకాలను అమలు చేస్తోంది. కానీ సర్కారు పాఠశాలల్లో పిల్లలు తగ్గుతూనే ఉన్నారు. పాఠశాలల్లో పిల్లలు లేక మూత పడుతున్నాయి. నారాయణపురం మండలంలో 10కి పైగా పాఠశాలలు మూత పడ్డాయి. దీంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుతున్నాయి. మండలంలో రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన బడులు మూత బడి ఉండటంతో అవి ఎందుకూ పనికిరాకుండా వృథాగా మారుతున్నాయి. నారాయణపురం మండల వ్యాప్తంగా 46 పాఠశాలలు ఉన్నాయి. అందులో 11 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. పది మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలు 6 ఉన్నాయి. ఇవి కూడా మూతపడే అవకాశం ఉంది.

– సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే :

త్వరలో డిజిటల్ పట్టదారు పాస్‌పుస్తకాలు అందేలా చర్యలు



మునుగోడు తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న కలెక్టర్

మునుగోడు, న్యూస్‌టుడే : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రెవెన్యూ దస్త్రాల నవీకరణ ప్రక్రియ పూర్తి దశకు చేరుకోనుందని, త్వరలో రైతులందరికీ డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మునుగోడు మండలానికి సంబంధించి భూ రెవెన్యూ సమస్యల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దారు ప్రమీల, డిప్యూటీ తహసీల్దారు జక్కుర్తి శ్రీనివాస్, ఆర్ఐలు ప్రతాప్, శ్రీనివాస్, రాజిరెడ్డి ఉన్నారు.

చండూరులో ఆకస్మిక తనిఖీ

గట్టుప్పల(చండూరు) : గట్టుప్పల గ్రామంలోని పశు వైద్యశాలను, ఆరోగ్య ఉపకేంద్రాన్ని శనివారం కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్యశాలలో వైద్యాధికారితో మాట్లాడి సేవల పనితీరు గురించి, పశువులకు సరిపడా మందులు ఉన్నాయా అని ఆరా తీశారు. మందులు భద్రపరిచిన గదిని తెరిపించి పరిశీలించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారి చక్రవర్తి, సర్పంచి నామని జగన్నాథం ఉన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బుజ్జి, ట్రస్టు ఛైర్మన్ శంకర్

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : ట్రస్టు సేవలు అభినందనీయమని ఎంపీపీ వాంకుడోతు బుజ్జినాయక్ తెలిపారు. శనివారం మండలంలోని సీత్యతండా, రాధానగర్‌తండాలో మానవత్వం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పల్లె తల్లి పిలుస్తోంది' కార్యక్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం, మొక్కలు నాటే వంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ట్రస్టు ఛైర్మన్ గట్టు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో మానవత్వం ఉండాలని సూచించారు. బచ్చనగోని దేవేందర్, ఆత్కూరి స్వప్న, నాను, బాలకృష్ణ, గిరి, రహీంషరీఫ్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత పాటించాలని గుత్తేదారులకు సూచించారు. పలువురు వృద్ధ పింఛను దారులు మాకు వేలిముద్రలు పడటం లేదని పింఛను అందించడం లేదని ఎమ్మెల్సీకి తెలిపారు. ఆయన వెంటనే కలెక్టర్ అనితారామచంద్రన్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచి ఏర్పుల అంజమ్మ, రాములు, శివాజీ, కృష్ణ, బిక్షం, రాజయ్య, పాండు రంగా, రాజయ్య పాల్గొన్నారు.



నారాయణపురంలో గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

తెరాసలో చేరిక



కిష్టాపురం గ్రామంలో తెరాస పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, న్యూస్‌టుడే : కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో తెరాస నుంచి బరిలో ఉన్న అభ్యర్థి అధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 11న జరిగే ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు వైఫల్యంతోనే అత్యంత వెనుకబాటుకు గురైన నియోజకవర్గాన్ని తాను కృషి చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ప్రజలకు వివరించారు. అనంతరం కిష్టాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో తెరాసలో చేరారు. చేరిన వారిలో బింగి శంకరయ్యగౌడ్, ఐతరాజు శ్రీను, కృష్ణయ్య, రామస్వామితో పాటు పలువురు తెరాసలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, నర్సింహాగౌడ్, సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, వెంకన్న, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక

కచిలపురం(మునుగోడు), న్యూస్‌టుడే : మండలంలోని కచిలపురం గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీని ఆ సంఘం మండల అధ్యక్షుడు కాయిత వెంకన్న సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిట్టగోని రమేష్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా జెట్టి గణేశ్‌ముదిరాజ్, కార్యదర్శిగా నీరుడు కృష్ణ, సహాయ కార్యదర్శులుగా పండుగ రామచంద్రం, పండుగ నరేష్, కోశాధికారిగా పండుగ నర్సింహ, గౌరవ సభ్యులుగా పండుగ ఏల్లయ్య, కొంగలి శ్రీశైలం, నీరుడు లింగయ్యలను ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షుడిగా పండుగ మహేష్, ఉపాధ్యక్షులుగా జెట్టి మహేష్, కార్యదర్శిగా పండుగ అశోక్, కోశాధికారిగా పండుగ సైదులు, సహాయ కార్యదర్శులుగా కొంగలి శివ, పండుగ రాజశేఖర్ ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కాయిత రామలింగం, గడ్డం రఘుపతి, రాంభనేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మునుగోడు, న్యూస్‌టుడే : మునుగోడు గ్రామానికి చెందిన కాటం అంజయ్యను కల్లు గీత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడిగా శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నకిరికంటి యాదయ్య, కార్యదర్శిగా నారగోని యాదయ్య, కోశాధికారిగా చిలుముల చిన్న మదారుతో పాటు పలువురు కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిలో ఉన్నారు.

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ఏబీవీపీ చౌటుప్పల్ మండల టెక్నికల్ విభాగం కన్వీనర్‌గా మారగోని అజయ్‌కుమార్ నియమితులయ్యారని ఆ సంఘం నగర కార్యదర్శి శశికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండలో జరిగిన విభాగ్ బైటక్‌లో సంఘటనా కార్యదర్శి శ్రీధర్ ఈ నియామకం చేశారని ప్రకటించారు.

నకిరేకల్

పేద విద్యార్థులకు ఉచిత విద్య

రామన్నపేట, న్యూస్‌టుడే: రామన్నపేటలోని వివేకానంద పాఠశాలలో ఎంపిక చేసిన ముగ్గురు విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ఉచిత విద్యను అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీల కిరణ్మయి తెలిపారు. తిరుగుడు లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఉచిత విద్య కోసం పాఠశాలలో శనివారం లాటరీ ద్వారా ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు 2018-19 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముబీన్, అస్మా, ముత్యాల స్వామి, పూనం సుధారాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

మునిపంపుల (రామన్నపేట), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మునిపంపులలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 12, 13, 14న ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షుడు జంపాల గిరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9010195302, 9640543810 చరవాణిలను సంప్రదించాలన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) మండల ఏపీఎం పి.వెంకన్న పేర్కొన్నారు. సమభావన సంఘంలో సభ్యురాలైన మహిళలతో పాటు వారి పిల్లల చదువుల కోసం, పల్లెల్లో కూలీ కుటుంబాలకు చెందిన యజమానులు ప్రమాదవశాత్తు, సాధారణంగా చనిపోయిన సందర్భంలో అందించే బీమా సహాయం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఐకేపీ ద్వారా ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు అమలవుతున్న తీరు, వాటి ద్వారా లబ్ధిపొందేందుకు కావాల్సిన అర్హతలు, ఈ కార్యక్రమం కింద రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలు, వాటి అమలు విధానం తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' నిర్వహించిన ముఖాముఖిలో ఏపీఎం వెల్లడించిన అంశాలు ఇలా ఉన్నాయి.

– కేతేపల్లి, న్యూస్‌టుడే:

★ 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మండల ఏపీఎం


పి.వెంకన్న

న్యూస్‌టుడే: మండలంలోని 14 గ్రామాల్లో ఎన్ని స్వయం సహాయక సంఘాలు, ఎన్ని సంఘబంధాలున్నాయి. ఆయా సంఘాలలో ఎంతమంది సభ్యులుగా ఉన్నారు.

ఏపీఎం: మండలంలో 824 సమభావన సంఘాలున్నాయి. సంఘాలపై గ్రామస్థాయిలో 23 సంఘబంధాలు ఉన్నాయి. ఆయా సంఘాల్లో మొత్తం 8246 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

న్యూ: ఈ సంవత్సరం శ్రీనిధి, బ్యాంకు లింకేజీల ద్వారా ఎన్ని సంఘాలకు రుణాలు ఇచ్చారు. ఆయా పథకాల కింద ఎంత మొత్తంలో అందజేశారు.

ఏపీఎం: ప్రస్తుత ఏడాది శ్రీనిధి ద్వారా 316 సంఘాలకు రూ.2.21 కోట్ల రుణాలను పంపిణీ చేశాం. బ్యాంకు లింకేజీల ద్వారా 139 సంఘాలకు రూ.3.35 కోట్ల రుణాలను అందజేశాం.

న్యూ: శ్రీనిధి రుణాలు పొందాలంటే ఏం చేయాలి. ఎంత మొత్తం ఇస్తారు?

ఏపీఎం: సమభావన సంఘాలలో సభ్యురాలిగా ఆన్‌లైన్‌లో నమోదై ఉండాలి. వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు ఒక్కో సభ్యురాలికి మొదటగా రూ.25 వేలు ఇస్తారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే రుణ పరిమితి రెట్టింపు అవుతుంది.

న్యూ: మండలంలో వికలాంగుల సంఘాలు ఎన్ని ఉన్నాయి. అందులో ఎన్ని సంఘాలకు రుణ సౌకర్యం కల్పించారు.

ఏపీఎం: మండలంలోని 14 గ్రామాల్లో వికలాంగుల పొదుపు సంఘాలు 56 ఉన్నాయి. అందులో ఈ ఏడాది ఐదు సంఘాలకు రుణాలు అందించాం. గతంలో 30 సంఘాలకు ఇచ్చాం. మిగిలిన సంఘాలకు ప్రాధాన్యతా క్రమంలో రుణసౌకర్యం కల్పిస్తాం.



న్యూ: మండలంలోని వివిధ గ్రామాల మహిళలకు ఎన్ని బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తారు.

ఏపీఎం: కేతేపల్లి, కొత్తపేట, కాసనగోడు, బొప్పారం, గుడివాడ గ్రామాలకు చెందిన సంఘాలకు కేతేపల్లి ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా, సూర్యాపేటలోని ఆంధ్రా బ్యాంకు ద్వారా బీమారం, కొప్పోలు, ఉప్పలపహాడ్, తుంగతుర్తి, చెరుకుపల్లి గ్రామాల సంఘాలకు, నకిరేకల్‌లోని ఆంధ్రాబ్యాంకు ద్వారా ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం, కొర్లపహాడ్ గ్రామాల వారికి రుణాలు ఇప్పిస్తున్నాం.

న్యూ: అభయహస్తం పథకం అమలు తీరు ఎలా ఉంది?

ఏపీఎం: అభయహస్తంలో మహిళలకు పింఛన్లు వస్తాయి. పొదుపు సంఘాలలో సభ్యులైన వారు ఏడాదికోసారి బీమా చెల్లిస్తారు. ఆ సభ్యులు అర్హులై ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూ.1000 చెల్లిస్తారు. వారి పిల్లల చదువులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం వరకు ఏడాదికి రూ.1200 అందిస్తాం. ఈ పథకంలో సభ్యులైన వారు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.75 వేలు, సాధారణ మరణమైతే రూ.30వేలు ప్రభుత్వం అందజేస్తుంది.

న్యూ: ఎంతమంది పొదుపు సంఘాల పిల్లల చదువులకు ఉపకార వేతనాలు ఇస్తున్నారు.

ఏపీఎం: ప్రస్తుత సంవత్సరం 645 విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే వాటిని అందజేస్తాం.

న్యూ: వికలాంగుల పునరావాసం కేంద్రం నిర్వహణ ఎలా ఉంది?

ఏపీఎం: వికలాంగుల పునరావాస కేంద్రంలో 15 మంది పిల్లలు నమోదై ఉన్నారు. వారి మానసిక ఎదుగుదల కోసం ప్రతినెలా 10న మనోప్రగతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఫిజియోథెరపీ వైద్యులు వచ్చి ఆయా రంగాల్లో వైకల్యం ఉన్నవారు తమ బలహీనతలను అధిగమించేందుకు అవసరమైన సూచనలు చేస్తారు. 25న తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి సాధించిన ప్రగతిని వివరిస్తాం.

న్యూ: మండలంలో ఎంతమంది మహిళా రైతులకు పాడిగేదెలు ఇచ్చారు.

ఏపీఎం: వివిధ గ్రామాలలోని పదిమంది మహిళా రైతులకు రాయితీపై పాడిగేదెలు అందజేశాం.

న్యూ: ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితి ఏమిటి.

ఏపీఎం: మండలంలోని అధిక గ్రామాలు మూసీ ఆయకట్టులో ఉన్నందున ఏడెనిమిది చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. రెండు నెలలపాటు ఆ కేంద్రాలలో మహిళలు, కూలీలకు చేతినిండా పని దొరుకుతోంది. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతున్నాయి.

మంద కృష్ణను విడుదల చేయాలి

చిట్యాల, న్యూస్‌టుడే: మంద కృష్ణను ప్రభుత్వం విడుదల చేయాలని కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు జిట్ట రమేష్ డిమాండ్ చేశారు. మంద కృష్ణను విడుదల చేయాలనే డిమాండ్‌తో శనివారం కాంగ్రెస్ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో చిట్యాలలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోనుద్దేశించి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు షేక్ మెహిన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇబ్రహీం, ఎస్సీసెల్ మండల నాయకులు జిట్ట చంద్రకాంత్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు యాకారి నరేందర్, ఎరసాని గోపాల్, నోముల పురుషోత్తం, పాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలలో కాంగ్రెస్ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న కార్యకర్తలు

గ్రామంలో స్మార్ట్ వాక్

నెమ్మాని(నార్కట్‌పల్లి గ్రామీణం)న్యూస్‌టుడే: ఉద్దీపన కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఆరోగ్య, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు నెమ్మానిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో శనివారం స్మార్ట్‌వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: నల్గొండలో ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు నిర్వహించే పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నార్కట్‌పల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాసభల్లో భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించి రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నాంపల్లి జనార్దన్, చెర్కు పెద్దులు, కొప్పు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన

నకిరేకల్, న్యూస్‌టుడే: రజకులకు బీమా సదుపాయం కల్పించాలని కోరుతూ శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మినీస్టేడియంలో సమావేశం నిర్వహించారు. పెరుగుతున్న నిత్యావసరవస్తువుల ధరలకు అనుగుణంగా వృత్తిదారుల రేట్లు పెంచామని సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు పగిళ్ల వెంకన్న, ఉపాధ్యక్షుడు యాసారపు శ్రీను తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు యాసారపు రజిత, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహజ వనరులను వినియోగించుకోవాలి

దుగినవెల్లి(కట్టంగూరు), న్యూస్‌టుడే: సహజ వనరులను వినియోగించుకుని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని స్వర్ణభారతి మండల కోఆర్డినేటర్ కోటయ్య సూచించారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులకు దుగినవెల్లిలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, సరఫరా అవుతున్న కృష్ణ జలాలను తాగి ఆరోగ్యం రక్షించుకోవాలని కోరారు. కార్యదర్శి జయసుధ, నల్గొండ కోఆర్డినేటర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి ఆరోగ్య కార్డులు జారీచేయాలి

నకిరేకల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్యకార్డులు జారీచేయాలని ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎర్ర శంభులింగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నకిరేకల్ ఎస్పీఆర్ పాఠశాలలో నిర్వహించిన ట్రస్మా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 7న ట్రస్మా ఆధ్వర్యంలో నల్గొండలో నిర్వహించే జిల్లాస్థాయి విద్యాసదస్సును విజయవంతం చేయాలని శంభులింగారెడ్డి కోరారు. సదస్సు ప్రచార పత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో ట్రస్మా నకిరేకల్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, కోశాధికారి బి.కన్నయ్యగౌడ్, ఎస్పీఆర్ పాఠశాల డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్‌లో విద్యాసదస్సు ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న జిల్లా గౌరవ అధ్యక్షుడు శంభులింగారెడ్డి

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

చందుపట్ల(నకిరేకల్), న్యూస్‌టుడే: చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.రాజశేఖర్ కోరారు. శనివారం చందుపట్లలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవాశిబిరం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రజల జీవనవిధానం, సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకునేందుకు ఇలాంటి శిబిరాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి కె.వెంకటేశం, ఎంపీటీసీ సభ్యురాలు పి.సరిత, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం జి.వెంకటేశ్వర్లు, టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానాల రాంరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి జల్లెల శ్రీనివాస్, అధ్యాపకుడు రామలింగం తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ మండలం చందుపట్లలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాజశేఖర్

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం

శాలిగౌరారం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేసీఆర్ పాలన గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో పోరాటాలు నిర్వహిస్తామని డీసీసీ ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలను మరచిన తెరాస ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాలు కలిసిరావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చింత ధనుంజయ్య, గుని వెంకటయ్య, దేగల ఎల్లేష, గండమల్ల నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు

నకిరేకల్

విద్యార్థుల శ్రమదానం

రామన్నపేట, న్యూస్‌టుడే: రామన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు శనివారం శ్రమదానం చేశారు. మొక్కలకు పాదులు తీశారు. ప్రిన్సిపల్ టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛభారత్ సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.లక్ష్మయ్య, నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అక్కెనపల్లి(నార్కట్‌పల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: అక్కెనపల్లికి చెందిన కొమ్ము శోభారాణి మోత్కూరు మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గుండు చిరంజీవులను కులాంతర వివాహం చేసుకుంది. దీంతో సాంఘీక సంక్షేమ శాఖ నుంచి మంజూరైన రూ.50వేల చెక్కును శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమ్ము యాదయ్య సంబంధిత అధికారులతో కలిసి దంపతులకు అందజేశారు. వారివెంట చలమల వెంకట్ రెడ్డి ఉన్నారు.

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: రజకులకు రక్షణ చట్టం కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో అధికార పార్టీ నాయకులు చేసిన బెదిరింపులు నిదర్శనంగా చెప్పుకోవచ్చన్నారు. ఈ విధంగా దాడులు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిర్యాల రాములు, ఆమనగంటి నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం అమలుపై పదోవిడత సామాజిక తనిఖీ గ్రామసభలు ఈనెల 7 నుంచి 11 వరకు నిర్వహిస్తామని నకిరేకల్ ఎంపీడీవో బి.యాకూబ్‌నాయక్ తెలిపారు. 7న మండలాపురం, వల్లబాపురం, 8న తాటికల్, నోములు, మంగళపల్లి, చందుపట్ల, పాలెం, 11న మర్రూరు, కడపర్తి, గోరెంకలపల్లి, ఒగోడు, నకిరేకల్, చందంపల్లి, నెల్లిబండ గ్రామల్లో ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈనెల 12న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తామన్నారు.

నేడు నకిరేకల్‌కు కలెక్టర్ రాక: ఉద్దీపన ఆధ్వర్యంలో పాఠశాలల్లో పరిశుభ్రతపై ఈనెల 7న నకిరేకల్‌లో నిర్వహించే నియోజకవర్గస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభిస్తారని ఉద్దీపన కన్వీనర్, నకిరేకల్ ఎంఈవో జి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

మంగళపల్లి(నకిరేకల్), న్యూస్‌టుడే: మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు దూదిమెట్ల బాలరాజుయాదవ్(డీబీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష ప్యాడ్‌లను ఉచితంగా పంపిణీచేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, ఫౌండేషన్ ఇన్‌ఛార్జి నోముల శంకర్‌యాదవ్, రవియాదవ్, ఎ.సురేష్, టి.నవీన్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ మినీస్టేడియంలో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే జిల్లాస్థాయి పాఠశాల క్రీడాపోటీల ప్రచార పత్రాలను శనివారం నల్గొండలో జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ ఆవిష్కరించారని రైజింగ్‌స్టార్స్ యువజన సంఘం అధ్యక్షుడు నడికుడి హేమంత్ తెలిపారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: పూలే - అంబేద్కర్ చైతన్య రథయాత్రకు శనివారం నకిరేకల్‌లో నాయకులు స్వాగతం పలికారు. ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాల 'పూలే, అంబేద్కర్ జాతర' సభ విజయవంతానికి హైదరాబాద్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర వివిధ జిల్లాలు పర్యటించి ఇక్కడికి చేరుకుందని నిర్వాహకులు వివరించారు. స్వాగతం పలికినవారిలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జె.కుశలవ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్‌మాదిగ, జి.సుధాకర్, ప్రభంజన్, నాగరాజు తదితరులు ఉన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ ఫంబర్స్ సంఘం (సీఐటీయూ అనుబంధ) గౌరవ అధ్యక్షుడిగా ఆకుల భాస్కర్, అధ్యక్షుడిగా కిన్నెర సైదులు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాక సైదులు, కోశాధికారిగా పాలడుగు సైదులు ఎన్నికయ్యారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఎంఎస్ ఆఫీస్‌లో ఉచిత శిక్షణకు యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని నకిరేకల్ అలయన్స్ శిక్షణ సంస్థ సమన్వయకర్త చంద్రశేఖర్ కోరారు. స్థానిక పన్నాల కాంప్లెక్స్‌లోని సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

సినిమాలు

నకిరేకల్: వెంకటేశ్వర - ఎంసీఏ
రామకృష్ణ - ఒక్కక్షణం
చిట్యాల: సుజన - ఎంసీఏ

ఉద్దీపన పాఠశాలలకు మెడికల్ కిట్ల పంపిణీ

ఇంద్రపాలనగరం (రామన్నపేట), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఉద్దీపన కార్యక్రమం అమలవుతున్న పాఠశాలలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఇంద్రపాలనగరంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను శనివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజవర్గ వ్యాప్తంగా 110 పాఠశాలలకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. పరిశుభ్రత లక్ష్యంగా మధ్యాహ్న భోజనం వర్కర్లకు గ్లౌజ్‌లు (చేతితొడుగులు) తదితర వస్తువులు పంపిణీ చేస్తామని చెప్పారు. వీటి పంపిణీ కోసం నకిరేకల్‌లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉద్దీపన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు హాజరుకావాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛదూత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పూస బాలనర్సింహ, మండల తెరాస అధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, ఉపసర్పంచి గర్దాసు వెంకటేశం, వార్డు సభ్యులు పూస బాలకిషన్, మల్లం మల్లయ్య, పెదగోని వెంకటేశం, గొంగిడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రపాలనగరంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం కల్పించేందుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ఉద్దీపన కోర్‌కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఉద్దీపన ఆధ్వర్యంలో పాఠశాలలకు పరిశుభ్రత రసాయనాల కిట్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రథమ చికిత్స కిట్‌లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారుచేసే వారికి అప్రాన్‌కిట్‌లు, గ్రంథాలయ సామగ్రిని అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఎన్ఐఆర్డీపీఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్, డైట్ అధ్యాపకుడు మంగారెడ్డి, నకిరేకల్, నార్కట్‌పల్లి ఎంపీడీవోలు బి.యాకూబ్‌నాయక్, జి.సురేష్, ఎంఈవోలు జి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.రవీందర్, వెంకటేశ్వర్లు, ఉద్దీపన సమన్వయకర్త సీహెచ్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం: మాజీ ఎమ్మెల్యే

నకిరేకల్, న్యూస్‌టుడే: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్టేడియాల నిర్మాణానికి కృషిచేశానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య చెప్పారు. నకిరేకల్ ఇండోర్ స్టేడియంలో రెండ్రోజుల పాటు జరిగే జిల్లాస్థాయి షటిల్ ఆటల పండుగను శనివారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మినీస్టేడియం కమిటీ ఆధ్వర్యంలో షటిల్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 12ఏళ్ల నుంచి ప్రతి జనవరిలో ఇక్కడ ఆటల పండుగ నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల మల్లీశ్వరి, సర్పంచి పన్నాల రంగమ్మ, స్టేడియం కమిటీ అధ్యక్షుడు బొజ్జ సుందర్, మారం చెన్నకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు ఎన్.గోవిందరాజులు, గంధమల్ల జానయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్‌లో జ్యోతి వెలిగించి ఆటల పండుగను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహయ్య, ఎంపీపీ మల్లీశ్వరి, సర్పంచి రంగమ్మ

ఉద్యమకారుల గొంతు నొక్కేందుకే అక్రమ కేసులు



కేతేపల్లిలో మాట్లాడుతున్న గోలి ప్రభాకర్

కేతేపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమకారులు, తెరాస ప్రభుత్వ తీరును ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి వారి గొంతునొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ పేర్కొన్నారు. కేతేపల్లిలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దివ్యాంగుల ఉపాధి, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు అయితగోని చంద్రశేఖర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందిన మధ్యాహ్న భోజనం

శాలిగౌరారం, న్యూస్‌టుడే: శాలిగౌరారం పంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెం ప్రాథమిక పాఠశాలలో గత మూడ్రోజులుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని మధ్యాహ్న భోజనం అందించాలని కోరుతూ పాఠశాల విద్యార్థులు ఖాళీ ప్లేట్లతో శుక్రవారం పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై 'ఈనాడు'లో 'విద్యార్థుల నిరసన' అనే కథనం శనివారం ప్రచురితమైంది. దీంతో స్పందించిన శాలిగౌరారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ గంజి హరీష్‌కుమార్, ఎంఈవో నాగయ్య, ఏపీఎం జానకిలు పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని సమస్యపై ఎస్ఎంసీ కమిటీని, మహిళా సంఘాల మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీల మధ్య వివాదాన్ని గుర్తించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండించి సమస్యను పరిష్కరించారు.

స్పందనకు వందనం

వ్యక్తిత్వం అలవరచుకోవాలి

చిట్యాల,న్యూస్‌టుడే: వ్యక్తిత్వం అంగడి సరుకు కాదని, దాన్ని విక్రయించే ప్రయత్నం చేయకూడదని దళితశక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో మహా కాలినడక చేపట్టిన విశారదన్ మహరాజ్ అన్నారు. దేశాన్ని మహా ఆదిగలు పాలించిన తొలి రాజులు అని చాటిచెప్పే లక్ష్యంతో ఆయన చేపట్టిన మహా కాలినడక శుక్రవారం రాత్రి వనిపాకల, వట్టిమర్తిల మీదుగా చిట్యాలకు చేరుకుంది. శనివారం నేరడ, ఉరుమడ్లలో సాగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాలోని మాదిగ పురుషులకు మహారాజ్ అని, మహిళలకు మహారాణి అని నామకరణం చేస్తూ వెళ్లారు. తన యాత్ర ఏప్రిల్ 14న వరంగల్‌లో ముగియనుందన్నారు. యాత్ర సమన్వయకర్త దుర్గాప్రసాద్, జిల్లా కన్వీనర్ సైదులు, మండలాధ్యక్షుడు గ్యార మారయ్య, మేడి శంకర్, మేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నేరడలో విశారదన్‌కు స్వాగతం పలుకుతున్న స్థానికులు

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

అంబారిపేట(శాలిగౌరారం), న్యూస్‌టుడే: అంబారిపేట చెలకాని మల్లయ్య రైతుకు చెందిన ఎద్దు పంటపొలంలో విద్యుదాఘాతానికి గురై శనివారం మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు. మృతిచెందిన ఎద్దు విలువ రూ.50వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద రైతును ఆర్థికంగా ఆదుకోవాలని నాయకులు కోరారు.

నగదు రహిత లావాదేవీల్లో ముందుండాలి

చందంపల్లి(నకిరేకల్), న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీల్లో గ్రామీణులు ముందంజలో ఉండాలని ఏపీ గ్రామీణ వికాస్‌బ్యాంక్ (ఏపీజీవీబీ) నల్గొండ రీజియన్ ఆర్థిక అక్షరాస్యతా ప్రచార (ఎఫ్ఎల్‌సీ) అధికారి జగదీష్‌కుమార్ కోరారు. శనివారం చందంపల్లిలో నకిరేకల్ ఏపీజీవీబీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నగదు రహిత లావాదేవీల అవగాహన సదస్సులో మాట్లాడారు. ఎస్‌బీఐ ఆర్థిక వివేక ఆచరణ అధికారి పి.జె.జేమ్స్, ఏపీజీవీబీ నకిరేకల్ శాఖ మేనేజర్ కె.హచ్యానాయక్, క్షేత్రఅధికారి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ మండలం చందంపల్లిలో మాట్లాడుతున్న ఎఫ్ఎల్‌సీ అధికారి జగదీష్‌కుమార్

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శ్యాం

మునిపంపుల (రామన్నపేట), న్యూస్‌టుడే: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మునిపంపులకి చెందిన ఏలూరి శ్యాం నియమితులయ్యారు. మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ జారీచేసిన నియామకపు ఉత్తర్వులను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అందజేసినట్లు శ్యాం శనివారం విలేకరులకు తెలిపారు. శ్యాం మాట్లాడుతూ మోర్చా బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

అన్నదానం

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: చిన్ననాటి మిత్రుడు మృతిచెందడంతో స్నేహితులు ఆయన జ్ఞాపకాలను మరచిపోకుండా స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహించారు. నార్కట్‌పల్లికి చెందిన తడకమళ్ల శ్రీధర్ ఇటీవల మృతిచెందడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నదానం, బట్టలు వృద్ధులకు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య, సర్పంచి పుల్లెంల అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.